## ఈనెల 15వరకు సిసి రోడ్ల పనులు పూర్తి చేయాలి : కలెక్టర్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి1,ప్రభాతవార్త :** జిల్లాలో మంజూరైన సిసి రోడ్లకు సంబంధించి నిర్మాణ పనులను పెండింగ్ ఉంచకుండా మార్చి 15వరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి సంబంధిత అధికారులకు ఆదేశించారు. శుక్రవారం టెలికాన్ఫరెన్స్ ద్వారా అధికారులకు సిసి రోడ్ల నిర్మాణ పనులను ప్రతి రోజు టార్గెట్ పెట్టుకొని నాణ్యతతో పూర్తి చేసి పురోగతిలోకి తీసు కురావాలని ఆదేశించారు. జిల్లాలో మంజూరైన సిసి రోడ్ల నిర్మాణ పనులను వేగవంతం చేస్తూ మార్చి 15లోపు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. జిల్లాలోని సిసి రోడ్లకు మంజూరైన నిధు లతో అంచనాలను రూపొందించుకుంటూ సిసి రోడ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి మార్చి 15 వర కు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయలని అధికారులకు ఆదేశించారు. మండలాల వారిగా సిసి రోడ్ల నిర్మాణ పనుల పురోగతికి సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధిహామీ పతక పనులలో భాగంగా ఎఫ్ టిఓ జనరేట్ చేస్తూ గ్రామాలలో లేబర్ సమావేశాలు నిర్వహించి లేబర్‌ను మోబి లైజే చేయాలని ,గ్రామస్థులకు ఉపయోగ పడే పనులు చేయించాలని ఆదేశించారు. టెలి కాన్ఫరెన్సులో పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌లు ఉమేష్, శ్రీరాములు, డిఈలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## అల్లా ఆశీస్సులు అందరిపై ఉండాలి : లక్ష్మీకాంత్‌రెడ్డి

**చేవెళ్ల, మార్చి 1 ప్రభాతవార్త :** అల్లా ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని కాంగ్రెస్ యువ నాయకుడు వనం లక్ష్మీకాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం చేవెళ్ల మండల పరిదిలోని ఈర్లపల్లి గేట్ సమీపంలో నూతనంగా నిర్మించిన జామియా మసీద్ ప్రారంభోత్సవంలో వనం లక్ష్మీకాంత్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ దైవారాధన కలిగి ఉండి, సర్వమతాలను గౌరవిస్తూ ముందుకు సాగడమే దైవభక్తి అని అన్నారు. జామియా మసీద్ నిర్మాణ దాత గయాసుద్దీన్, ఈర్లపల్లి మాజీ ఉపసర్పంచ్ కొల్లగల్ల స్వర్ణల తభాస్కర్, మాజీ వార్డు సభ్యులు మోదినిషా, ఖాజా, ముస్లీం పెద్దలు పాల్గొన్నారు.



మసీద్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న వనం లక్ష్మీకాంత్‌రెడ్డి

# కలగానే షాపింగ్ కాంప్లేక్స్

### అద్దెలు కట్టలేక ఉపాధికి దూరం రోడ్డున పడ్డ చిరువ్యాపారం పాలకుల వైఫల్యంతోనే 20ఏళ్ళ ఎదురుచూపులు

**ఆమనగల్లు, మార్చి01, ప్రభాతవార్త:** ఆమనగల్లు మండల కేంద్రంలో షాపింగ్ కాంప్లేక్స్ నిర్మాణం దశాబ్దకాలంగా ఊరిస్తూనే ఉంది. ఏళ్ళ తరబడిగా ఎదురుచూస్తున్న కాంప్లేక్స్ నిర్మాణం చిరువ్యాపారులకు తీరని కలగానే మిగిలిపోతుంది. ఎన్నికల స్టంట్‌గా మారిపోయిన దుకాణ సముదాయం కొత్త ప్రభుత్వంలోనైనా సాధ్యపడుతుందనే గంపెడు ఆశతో చిరువ్యాపారులు ఎదురుచూస్తున్నారు. పాలకులు చిత్తశుద్ధితో షాపింగ్ కాంప్లేక్స్ నిర్మాణానికి కృషి చేస్తే అద్దెల భారం తగ్గి వందలాది మంది తిరిగి సంతృప్తికరమైన ఉపాధి పొందవచ్చని అభిప్రాయం వ్యక్తమవుతుంది. పూర్తి వివరాలలోకి వెళితే...ఆమనగల్లు పట్టణంలోని దుకాణల కొరత మూలంగా మండల పరిషత్ కార్యాలయం ప్రహరి చుట్టూ షాపింగ్ కాంప్లేక్స్ నిర్మించాలని రెండు దశాబ్దాలుగా డిమాండ్ ఉంది. హైదరాబాద్-శ్రీశైలం ప్రధాన రహదారి విస్తరణలో ప్రహరి చుట్టూ ఉన్న చిరువ్యాపారుల డబ్బాలను అధికారులు తొలగించారు. దీంతో డబ్బాల తొలగింపుతో ఇతర దుకాణాలు ఒక్కసారిగా అద్దెలు పెంచేశారు. భారం మోయలేక కొంతమంది ఉపాధికి దూరం కాగా మరి కొంతమంది అద్దెల భారం నెత్తిన వేసుకుని పబ్బం గడుపుతూ అరకొర ఆదాయంతో జీవనోపాధితో నెట్టుకొస్తున్నారు. కాగా వాణిజ్య కేంద్ర ప్రాంతంలో అధిక శాతం ప్రభుత్వ స్థలాలు ఉండడంతో దుకాణాల కొరతకు కారణంగా నిలుస్తుంది. ఉన్న వాటికి డిమాండ్ ఎక్కువ కావడంతో అద్దెల భారం మోయవలసి వస్తుందంటున్నారు. దీంతో షాపింగ్ కాంప్లేక్స్ ఆవశ్యకత డిమాండ్ రోజురోజుకు బలం చేకూరుతుంది. గత మండల పరిషత్ పాలకుల హయాంలో మండల పరిషత్ ప్రహరి చుట్టూ షాపింగ్ కాంప్లేక్స్ నిర్మాణానికి అడుగులు పడినా, పాలకులు, చిరువ్యాపారుల సంఘం మధ్య అభిప్రాయ భేదాలు తలెత్తాయి. నిబంధనలను వ్యతిరేకిస్తూ కొంతమంది కోర్టును ఆశ్రయించడంతో షాపింగ్ కాంప్లేక్స్ నిర్మాణ చర్యలు కాగితాలకే పరిమితమైపోయింది. ఆతరువాత పాలకులు ఉదాసీనత వైఖరి, నేతల మధ్య ఏకాభిప్రాయం లేక చిరువ్యాపారులకు శాపంగా మారి, దుకాణ సముదాయ నిర్మాణం కలగానే మిగిలిపోతుంది. రెండు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న షాపింగ్ కాంప్లేక్స్ నిర్మాణానికి అఖిలపక్షం ఏకాభిప్రాయంతో ముందుకు వస్తే దుకాణ సముదాయ నిర్మాణం సాధ్యమవుతుందనే వాదన వినిపిస్తుంది. అద్దెలు చెల్లించలేక, ఉపాధి పొందలేక సొంత ఊర్లను వదిలి వెళ్ళవలసిన దుస్థితి వచ్చిందని కొంతమంది ఆవేదన వ్యక్తం చేసు_న్నారు. మండల పరిషత్ ప్రహరి చుట్టూ షాపింగ్ కాంప్లేక్స్ నిర్మిస్తే మండలాది మందికి ఉపాధి పొందడానికి అడ్డాలు దొరుకుతాయని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పాలకులు పట్టించుకుని ఆమనగల్లులో షాపింగ్ కాంప్లేక్స్ నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.



విలేకరుల సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మన్ సునీతమహేందర్‌రెడ్డి పాల్గొన్న కాంగ్రెస్ పార్టీనాయకులు

## బిఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే వికారాబాద్‌కు సాగునీరు కరువు

### జిల్లా పరిషత్ చైర్మన్ సునీతమహేందర్‌రెడ్డి

**పరిగి, మార్చి 1, ప్రభాతవార్త:** గత బిఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే వికారాబాద్ జిల్లాకు సాగునీరు అందలేదని జిల్లా పరిషత్ చైర్మన్ సునీతమహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పరిగి పట్టణం కేంద్రంలోని ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఖచ్చితంగా జిల్లాకు త్వరలోనే సాగునీరు తెస్తామన్నారు. ఈ సందర్భంగా పరిగి ఎమ్మెల్యేరామ్మోన్‌రెడ్డి మాట్లాడుతూ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు లక్ష్మీదేవి పల్లి ప్రాంతాన్ని సందర్శించేందుకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వెళ్తున్నట్లు తెలిపారు. ఆ ప్రాంతంలో ప్రస్తుతం ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాదయాత్రలో భాగంగా ప్రాజెక్టు స్థలాన్ని సందర్శించి అక్కడ సమావేశం ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రానికి గుండెకాయ లాంటి రంగారెడ్డి జిల్లాకు సాగునీరు అందియకుండా గత బిఆర్ఎస్ పార్టీ తీరని అన్యాయం చేసిందన్నారు. మేడిగడ్డలో కోట్లాది రూపాయలు దోచుకున్నారు కాబట్టే ఈ రోజు పర్రెలు వస్తుందని తెలిపారు. ప్రస్తుతం ఏ ముఖం పెట్టుకుని కేటిఆర్ మేడిగడ్డ కు వెళ్లారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తామన్నారు. తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం పాలమూరు ప్రజలకు తీవ్ర అన్యాయం చేసిందని అన్నారు. గత పది సంవత్స రాలుగా నీళ్ల నిధులు నియామకాలపై కాలయాపన చేసింది తప్ప యువకులకు ఎలాంటి ఉద్యోగాలు, రైతులకు సాగునీళ్ల ఇవ్వలేదన్నారు. కేసిఆర్ తానే ఒక ఇంజనీర్‌గా మారి కాళేశ్వరం ప్రాజెక్టులు కట్టి కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని వృధా చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరీక్ష కేంద్రాలను సందర్శించిన కలెక్టర్ నారాయణ రెడ్డి



పరీక్ష కేంద్రాలను సందర్శిస్తున్న కలెక్టర్ నారాయణ రెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి1,ప్రభాతవార్త :** ఇంటర్మీడియట్ పరీక్షలను కాపియింగ్ తావునియకుండా కఠినంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి తెలిపారు. శుక్రవారం అనంతగిరిపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం ఆంగ్ల పరీక్ష జరుగుతున్న నేపథ్యంలో పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ పరీక్ష కేంద్రంలో 318 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకావలసి ఉండగా 13మంది పరీక్షలకు గైర్హాజరు అయ్యారని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఇంటర్ పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని విద్యార్థులు కాపీయింగ్‌కు పాల్పడకుండా ఇన్విజిలేటర్లు కఠినంగా వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఇన్విజిలేటర్స్, చీఫ్ సూపరింటెండెంట్ పరీక్ష కేంద్రాల్లో విధులు నిర్వహించే సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ పరీక్షలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

## పోలెపల్లి జాతర ఉత్సవాల్లో అమ్మవారి విగ్రహంతో ప్రదక్షిణ

**కొడంగల్ రూరల్, మార్చి 1 (ప్రభాత వార్త):** తెలంగాణలో మినీ మేడారంగా పిలవబడే కొడంగల్ నియోజకవర్గంలోని పోలెపల్లి ఎల్లమ్మ జాతర ఉత్సవాల్లో కొడంగల్ పట్టణంలోని గాంధీనగర్ కాలనీకి చెందిన శివసత్తు దస్తప్ప అమ్మవారి విగ్రహంతో ఆలయం చుట్టు ప్రదక్షిణ నిర్వహించారు. ప్రతీ సంవత్సరం జాతర ఉత్సవాల్లో కొడంగల్ నుంచి పోలెపల్లికి వెళ్లి ఆలయం దగ్గరే 5 రోజుల పాటు ఉంటూ అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తాడు. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం జరిగిన సిడె కార్యక్రమంలో సిడె తొట్టెల ముందు శివసత్తు దస్తప్ప అమ్మవారి విగ్రహాన్ని తలపై పెట్టుకొని ప్రదక్షిణ చేస్తూ తన భక్తిని చాటుకున్నాడు.



# పది,ఇంటర్ పరీక్షలను సజావుగా నిర్వహించాలి

### విడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సూచన



విడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ, జిల్లా అధికారులు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి1,ప్రభాతవార్త :** జిల్లాలో జరిగే పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలు ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పరీక్షలు సజావుగా జరిగేలా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి జిల్లా కలెక్టర్లుకు ఆదేశించారు. శుక్రవారం ఆమె హైదరాబాద్ నుండి అన్ని జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలతో ఇంటర్మీడియట్, పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షలకు సంబంధించి ఏలాంటి లీకేజి మాల్ ప్రాక్టిస్ లేకుండా చూసుకోవాలని అన్నారు. పరీక్ష కేంద్రాలలోకి ఎట్టి పరిస్థితులలో మొబైల్ ఫోన్‌ను అనుమతించవద్దని ,మొబైల్ ఫోన్లు పరీక్ష కేంద్రానికి బయట ఉంచాలని, ఒకవేళ ఎక్కడైనా పరీక్ష కేంద్రాల్లో పొరపాట్లు జరిగినట్లయితే సంబంధిత పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటిండెంట్‌లు బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. పరీక్షల సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా పరీక్షలకు సంబంధించి వచ్చే అపోహలు, అవాస్తవాలపై తక్షనమే స్పందించేందుకు జిల్లా స్థాయిలో క్విక్ రెస్పాన్స్ టీమ్‌లను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలు వీటిపై స్పందించి సరైన సమాచారం అందించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలు వీటిపై స్పందించి సరైన సమాచారం అందించాలని ఇందుకుగాను సరైన నియంత్రణ చర్యలను చేపట్టాలని అన్నారు. పరీక్షలపై జిల్లా కలెక్టరులు ప్రతిరోజు సమీక్షించాలని తెలిపారు. రాష్ట్ర డిజిపి రవి గుప్తా మాట్లాడుతూ అన్ని పరీక్ష కేంద్రాల వద్ద గట్టి బందోబసునత ఏర్పాటు చేయాలని ,మొబైల్ ఫోన్ల విషయంలో పోలీసు అధికారులు కఠినంగా వ్యవహరించాలని, ఎట్టి పరిస్థితుల్లో మొబైల్ ఫోన్‌లను సెంటర్లలోకి అనుమతించవద్దని అదేవిధంగా సమస్యత్మక పరీక్ష కేంద్రాల విషయంలో మరింత ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ వెంకటేశం మాట్లాడారు... ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా నుండి కలెక్టర్ నారాయణ రెడ్డి, అడిషనల్ ఎస్పీ మురళీధర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘరానా బైక్‌ల దొంగ అరెస్టు

### 12 బైకుల స్వాధీనం.. వివరాలు వెల్లడించిన డిఎస్పీ

**తాండూరు, మార్చి 1, ప్రభాతవార్త :** జల్సాలకు అలవాటు పడి బైకుల దొంగతనానికి పాల్పడుతున్న ఘరాన దొంగను తాండూరు పోలీసులు పట్టుకున్నారు. నిందితుడి వద్ద నుండి 12బైకులను స్వాదీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు. ఇందకు సంబంధించి గురువారం తాండూరు మండలం కరణ్‌కోట్ పోలీస్టేషన్‌లో డిఎస్పీ బాలకృష్ణారెడ్డి వివరాలను మీడియాకు వెల్లడించారు. కర్ణాటక రాష్ట్రం కురుగుంట గ్రామానికి చెందిన నిఖిల్ బైక్ మెకానిక్‌గా పనిచేసేవాడు. గత కొంత కాలంగా మెకానిక్ పని వదిలేసి తాండూరు మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి వద్ద ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. అయితే, జల్సాలకు అలవాటు పడి డబ్బులు సరిపోకపోవడంతో ఎలాగైనా డబ్బులు సంపాదించాలని బైకులను చోరీ చేయడం ప్రారంభించాడు. గత నాలుగు నెలల నుండి తాండూరుతో పాటు వికారాబాద్, హైదరాబాద్, పూడూరు తదితర ప్రాంతాలలో 12బైకులను చోరీ చేశాడు. చోరీ చేసిన బైకులను తాను పనిచేస్తున్న వ్యక్తి పొలంలోని షెడ్‌లో దాచి విక్రయించాలని నిర్ణయించుకున్నాడు. ఈ క్రమంలో నిఖిల్ గురువారం చోరీ చేసిన బైక్‌పై వస్తుండగా వాహనాల తనిఖీలో భాగంగా కరణ్‌పోలీసులకు చిక్కాడు. పోలీసులను చూసి తప్పించుకునేందకు ప్రయత్నించగా అనుమానం వచ్చిన పోలీసులు నిఖిల్‌ను అదుపులోకి తీసుకొని విచారించారు. బైకుకు సంబందించి పత్రాలు లేకపోవడంతో నిందితున్ని కరణ్‌కోట్ పోలీస్టేషన్‌కు తరలించారు. అక్కడ విచారించగా నిందితుడు బైక్‌ల చోరీ విషయాన్ని అంగీకరించాడు. నిందితుడు దాచిన 12బైకులను స్వాదీనం చేసుకొని, నిందితునిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు డిఎస్పీ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీఐ అశోక్‌కుమార్, ఎస్ఐ విఠల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



చోరీ వివరాలను వెల్లడించిన డిఎస్పీ బాలకృష్ణారెడ్డి

# పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలు వేయించాలి

### జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి





పోలియో చుక్కల కార్యక్రమంపై అధికారులకు సూచనలు చేస్తున్న కలెక్టర్ నారాయణ రెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి1,ప్రభాతవార్త :** మార్చి 3వ తేదిన 0-5 వయస్సు గల తమ పిల్లలందరికీ పల్స్ పోలీయో చుక్కలు వేయించాలని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి కోరారు. శుక్రవారం కాన్ఫరెన్స్ హాలులో పల్స్ పోలీయో చుక్కలు వేసే కార్యక్రమ ఏర్పాట్లను సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమీక్షించారు. మార్చి3వ తేది ఆదివారం జాతీయ పోలీయో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో 89,903 మంది 0-5 సంవత్సరాలలోపు చిన్నారులను గుర్తించడం జరిగిందని, వీరందరికి పరిధిలో 566 పోలీయో కేంద్రాల ద్వారా 1132 మంది సిబ్బందిని, 57 మంది రూట్ సూపర్‌వైజర్లను నియమించడం జరిగిందని తెలిపారు. 25 మొబైల్ టీమ్‌లు పనిచేస్తాయని తెలియజేస్తూ, వీటితోపాటు బస్ స్టాండ్, రైల్వే స్టేషన్, జన సమూహాలు అధికంగా ఉండే ట్రాన్సిస్ట్ ప్రాంతాలను, హై రిస్క్ ఏరియాలను గుర్తించడం జరిగిందని 0-5 వయస్సు గల చిన్నారులు ప్రతి ఒక్కరికి పోలీయో చుక్కలు వేయడం జరుగుతుందని తెలిపారు. మార్చి 3వ తేదిన జరిగే ఇమ్యూనైజేషన్ కార్యక్రమంలో మిగిలిన చిన్నారులకు మరుసటి 4,5 తేదిలలో ఇంటింటికి తిరిగి పోలీయో చుక్కలను వేయడం జరుగుతుందని 0-5 సంవత్సరాల వయస్సు గల తమ చిన్నారులకు పల్స్ పోలీయో చుక్కల మందు వేయించాలని ,వ్యాక్సిన్ నిలువ ఉన్న ప్రాంతాలలో నిరంతర విద్యుత్ సౌకర్యం ఉండేలా సంబధిత అధికారికి ఆదేశించారు.

అంగన్‌వాడీ సెంటర్లలో ఉండే పిల్లల అందిరికి పల్స్ పోలీయో చుక్కలు వేయించాలని సంబంధిత అధికారికి ఆదేశించారు.

ప్రతి గ్రామంలో పల్స్ పోలీయో కార్యక్రమంపై టాంటాం ద్వారా ప్రజలందరికీ తెలిసేలా చాటింపు వేయించాలని పోలీయో నివారణకు అధికారులు అందరూ కృషి చేయాలని కోరారు. సమా వేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పల్వన్, జిల్లా పరిషత్ సీఈఓ సుధీర్, డిపిఓ, మున్సిపల్ కమిషనర్, విద్యాశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పార్కు స్థలాన్ని కాపాడాలని కమిషనర్‌కు వినతి

**ఘట్‌కేసర్, మార్చి 1, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ప్రైమ్‌లాండ్ వెంచర్ లోని పార్కు స్థలాన్ని ఆక్రమణదారుల నుంచి రక్షించాలని కందకట్ల మాధవరెడ్డి మున్సిపల్ కమీషనర్‌కు వినతిపత్రం అందజేశారు. సంస్కృతి కళాశాల పక్కన ఉన్న ప్రైమ్‌లాండ్ వెంచర్ లోని పార్కు-1 స్థలాన్ని కొందరు ఆక్రమించుకునేందుకు మట్టిన పోస్తున్నారని పార్కును కాపాడేందుకు తగిన చర్యలు తీసుకోవాలని మాధవరెడ్డి కోరారు.

## శంషాబాద్ ఎయిర్‌పోర్టులో హై అలర్ట్

### బెంగళూరు బాంబు పేలుడు ఘటనతో అప్రమత్తమైన అధికారులు

**శంషాబాద్, మార్చి 1, ప్రభాతవార్త** శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో అధికారులు హై అలర్ట్ ప్రకటించారు. శుక్రవారం మధ్యాహ్నం కర్నాటక రాష్ట్రంలోని బెంగుళూరులో జరిగిన జంట బాంబు పేలుళ్ల సంఘటన అనంతరం ఎయిర్‌పోర్టులో ఇంటెలిజెన్స్ సిబ్బందిని అధికారులు అప్రమత్తం చేశారు. బాంబులను గుర్తించేందుకు బాంబ్ స్క్వాడ్ డాగ్ స్క్వాడ్‌లతో ఎయిర్‌పోర్టు విలేజ్‌లో తనిఖీలు చేస్తున్నారు. ఎయిర్‌పోర్టుకు వచ్చే ప్రతి ప్రయాణికుని సెక్యూరిటీ సిబ్బంది క్షుణంగా తనిఖీ చేస్తున్నారు. ప్రతి ప్రయాణికుడి లగేజీ బ్యాగులను క్షణ్ణంగా తనిఖీ చేసిన తరువాతలోనికి అనుమతిస్తున్నారు.

## ధరణి ధరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

### మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి



శామీర్‌పేట మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, పాల్గొన్న తహసీల్దార్ యాదగిరిరెడ్డి, తదితరులు

**శామీర్‌పేట, మార్చి 1, ప్రభాతవార్త**

ధరణి ధరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం శామీర్‌పేట మండల తహసీల్దార్ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. మార్చి 1వ తేదీ నుంచి 9వరకు నిర్వహిస్తున్న స్పెషల్ డ్రైవ్‌లో భాగంగ శామీర్‌పేట తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి సందర్శించి ధరణిలో పెండింగ్‌లో ఉన్న వాటిని పరిష్కరించాలన్నారు. నిర్ణీత గడువులోపు ధరణి పెండింగ్ సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేకంగ ఏర్పాటు చేసిన బృందాల పనితీరును పరిశీలించారు. రికార్డులను ఆయన పరిశీలించి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట మండల తహసీల్దార్ యాదగిరిరెడ్డి, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలల భవన నిర్మాణంకు స్థలం గుర్తించి నిర్మాణంకు చర్యలు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 1, ప్రభాతవార్త**

మల్కాజ్‌గిరి, కూకట్‌పల్లిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలల భవన నిర్మాణాల కోసం స్థలం గుర్తించి నిర్మాణ పనులకు తగు చర్యలు తీసుకుంటామని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో డిస్ట్రిక్ట్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ డవలప్‌మెంట్ అండ్ రివ్యూ కమిటీ డిగ్రీ కళాశాలల్లో మౌళిక వసతులు, నిర్వాహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ మల్కాజ్‌గిరి, కూకట్‌పల్లి మండలాల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి అవసరమైన స్థలాలను గుర్తించి త్వరలోనే నిర్మాణం చేపట్టె విధంగ చర్యలు తీసుకుంటామని తెలిపారు. మల్కాజ్‌గిరిలో ఒకే భవనంలో జూనియర్, డిగ్రీ కళాశాలలు నిర్వహిస్తున్నామని, విద్యార్థులకు సరిపడా స్థలం వాడుకునే నీటివసతి లేదని ప్రిన్సిపల్ తెలుపగ కళాశాల నిర్మాణానికి స్థలం గుర్తిస్తామని మౌళిక వసతులు కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు. కళాశాలలో ఈ విద్యాసంవత్సరంలో జరిగిన ప్రవేశాల గురించి ప్రిన్సిపల్‌ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో అన్ని డిగ్రీ కోర్సులలో విద్యార్థుల శాతాన్ని పెంచేలా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపల్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ అలివేలు మంగమ్మ, శైలజా, సునీత, సుమలత, కళాశాలల కోఆర్డినేటర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమ్, పాలొన్న తదితరులు



## ఎట్టకేలకు తలకొండపల్లిలో ఆధార్‌కేంద్రం

**తలకొండపల్లి, మార్చి 1, ప్రభాతవార్త** సంవత్సరాలనుంచి ఆధార్ కేంద్రం లేక తలకొండపల్లి మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. శుక్రవారం తలకొండపల్లి మండల కేంద్రంలో ఆధార్‌కేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రారంభించారు. దీంతో మండలంతోపాటు గ్రామస్తులు సమస్యలు తొలిగిపోయ్యాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు శశికళ, ఎంపిటిసి హేమరాజు, తాజా మాజీ ఉపసర్పంచ్ పద్మఅనిల్ ముదిరాజ్ సింగిల్ విండో డైరెక్టర్ శేకర్ యాదవ్ గ్రామ పెద్దలు కండె జగతయ్య వార్డుసభ్యులు పద్మ విఠల్ తిరుపతయ్య ఆంజనేయులు ప్రసాద్ శాంతకుమారి యాదయ్య యువ నాయకులు ఈసారి శ్రీకాంత్ మిరియాల శ్రీను, పద్మగణేష్, పెరుమాళ్ల సురేష్ జగన్ సురేష్ సాయిరాం జగదీష్ పాల్గొన్నారు.

### క్షేత్రస్థాయిలో వరి పంట పొలాల పరిశీలన



పడకల్ గ్రామం మరియు అంతారం వెంకటాపూర్ గ్రామాలలో వరి పంట పొలాలను క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజు వ్యవసాయ విస్తరణ అధికారులు విజయ్ అనిత శిరీష రైతులు మహేష్ బాలయ్య పాల్గొన్నారు.

### అందుబాటులో యూరియా



అదేవిధంగా ప్రాథమిక సహకార సంఘాలతో పడకల్ వెల్జాల గోదాములలో యూరియా నిల్వలను పరిశీలించడం జరిగింది. రైతులకు కావాలసిన యూరియాను అందుబాటులో ఉంచాలని తెలియజేయడం జరిగింది.

### మల్లప్పగుట్టపై సాక్షి గణపతి విగ్రహ ప్రతిష్టకు భూమిపూజలు



ఆలయ గౌరవ అధ్యక్షులు పాండురంగారెడ్డి తలకొండపల్లి ఎస్సై శ్రీకాంత్ నాయకులు కళ్ల పెంటారెడ్డి, దామోదర్‌రెడ్డి నారాయణరెడ్డి శేఖర్‌రెడ్డి రమేష్ అశోక్ విగ్రహ శిల్పి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను కలిసిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు



**నవాబుపేట, మార్చి 1, ప్రభాతవార్త** అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను శుక్రవారం కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గం ఇంచార్జి బీంభరత్ ఆధ్వర్యంలో మండల నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా మండల అభివృద్ధికి సహకారమందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీ బ్లాక్ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి ఆర్కతల మాజీ సర్పంచ్ రాములు ఉపసర్పంచ్ సంగారెడ్డి ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ అమరవీరుల త్యాగాలు మరువలేనివి మద్దిలేటి మాదిగ



**శంషాబాద్, మార్చి 1, ప్రభాతవార్త** ఎస్సీ వర్గీకరణ కోసం అలుపెరుగని పోరాటంలో అసువులు బాసిన మాదిగ ఉద్యమకారుల త్యాగాలు మరువలేనివని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు మద్దిలేటి మాదిగ పేర్కొన్నారు. మాదిగ అమరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం శంషాబాద్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించే వరకు పోరాటం ఆపేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చిట్టిబాబు మాదిగ యాదగిరిమాదిగ జగ్గయ్య మాదిగ సాయిలు మాదిగ నారాయణ అంబేద్కర్ షేక్ అలి పాల్గొన్నారు.

# పాలమూరు ఎత్తిపోతలపై కేసీఆర్ కక్షకట్టారు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**జిల్లెడు చౌదరిగూడ, మార్చి 01,(ప్రభాతవార్త):** పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మాణంలో మాజి ముఖ్యమంత్రి కేసీఆర్ కక్షసాదింపుగా వ్యవహరించారని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడు, మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశిచంద్‌రెడ్డి, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌లు అన్నారు. శుక్రవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని లక్ష్మీదేవిపల్లి స్థల పరిశీలన కార్యక్రమంలో భాగంగా జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్‌రెడ్డి, నారాయణపేట ఎమ్మెల్యే పర్నికరెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే మధుసుదన్‌రెడ్డిలు, స్థానిక నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుపై కేసీఆర్‌కు చిత్తశుద్ధి లేదని అన్నారు. గతంలో పాలమూరు ఎంపిగా పోటీ చేసి ప్రజలను మోసం చేసి గెలిచారని అన్నారు. ఎంపిగా గెలిచి పాలమూరు రంగారెడ్డి ఎత్తి పోతల పథకానికి కృషి చేస్తానని అన్నారు. కాని ముఖ్యమంత్రి అయిన తరువాత కూడ పాలమూరు రైతులకు చుక్కనీరు అందించలేదని వారు పెర్కోన్నారు. అధికారంలోకి వస్తే మూడు సంవత్సరాలలో నీరు అందిస్తామని గొప్పలు చెప్పి తొమ్మిది సంవత్సరాలు పాలించిన చుక్క నీరు ఇవ్వలేదన్నారు. కేవలం నాయకులు రైతులకు నీరు అందించామని ప్రకటనలు మాత్రమే చేస్తున్నారని అన్నారు. ఇక్కడ చుక్కనీరు లేదని పెర్కోన్నారు. రైతులకు ఎక్కడి నుంచి నీరు అందిచారో ఇక్కడికి వచ్చి రైతులకు, ప్రజలకు సమాదానం ఇవ్వాలని వారు తెలిపారు. అధికారంలో ఉన్నప్పుడు అందరి నోళ్లు మూయించారని ఆయన అన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు కేడ లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టుపై ఏనాడు చర్చించకపోవడం గమనార్థమని ఆయన అన్నారు. కృష్ణా బబ్యారేజ్ నీటిని పెన్నాబెసిన్‌కు ఆంధ్రా నాయకులు తీసుకుపోతున్న కేసీఆర్ అడ్డుపడలేదని ఆయన ఆరోపించారు. కృష్ణానదిలో తెలంగాణకు రావాల్సిన వాటపై ఏనాడు కేసీఆర్ పోరాటం చేయలేదని అన్నారు. కేసీఆర్ ధక్షిణ తెలంగాణపై చవితితల్లి ప్రేమ చూపారని ఆయన పెర్కోన్నారు. ఉత్తత తెలంగాణలో లక్షల కోట్ల అవినీతికి పాల్పడి మేడిగడ్డను బొందల గడ్డగా మార్చారని ఆయన ఆరోపించారు.

ఈ కార్యక్రమంలో వికారాబాద్ జడ్పి చైర్మన్ సునితమహెందర్‌రెడ్డి, మాజి జడ్పిటీసీ శ్యాంసుందర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి, కేశంపేట జడ్పిటీసీ విశాల, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు. బిసి సెల్ తాలుక అధ్యక్షుడు చంద్రశేఖర్, ఎంపిటిసిల సంఘం మండల అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, అంజనేయులు, సలీం, వెంకటనర్సింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి: డీఐ

**ఘట్‌కేసర్, మార్చి 1, ప్రభాతవార్త:** యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఘట్‌కేసర్ అదనపు ఇన్‌స్పెక్టర్ జె.శ్రీనివాస్ అన్నారు. ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్ అనురాగ్ విశ్వవిద్యాలయం ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ 1, 2, 3 ఆధ్వర్యంలో డ్రగ్స్ నివారణ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఏయూ దత్తత గ్రామాల్లో నిర్వహిస్తున్న వేసవి ప్రత్యేక శిభిరంలో భాగంగా 150 మంది ఎన్‌ఎస్‌ఎస్ వాలీంటర్లు ర్యాలీ నిర్వహించగా ఘట్‌కేసర్ డిఐ జె.శ్రీనివాస్, ఎస్ఐ శేఖర్‌లు జెండా ఊపి ప్రారంభించారు. ఘట్‌కేసర్ మున్సిపల్ యంనంపేట్ చౌరస్తా నుంచి శివారెడ్డిగూడ మీదుగా అంబేద్కర్ విగ్రహం వరకు వాలీంటర్లు బ్యానర్లు, ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేస్తూ ర్యాలీ జరిపారు. ఈసందర్భంగా డీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. మత్తు పదార్థాలకు బానిస కాకుండా క్రమశిక్షణను అలవరచు కోవాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ పి.నవీన్, మధుకర్ పటేల్, చిన్ని శ్రీనివాస్‌రావు, వాలీంటర్లు పాల్గొన్నారు.

## చెరువులో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

**ఘట్‌కేసర్, మార్చి 1, ప్రభాతవార్త:** చెరువులో గుర్తుతెలియని వ్యక్తి శవం లభ్యమైన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎదులాబాద్ లక్ష్మినారాయణ చెరువు నీటిలో ఒక వ్యక్తి శవం తేలిందని స్థానికులు ఇచ్చిన సమాచారంతో ఘట్‌కేసర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. మర్రిపల్లిగూడ గ్రామంలోని బీరప్పస్వామి దేవాలయం సమీపంలో చెరువులో తేలిన గుర్తుతెలియని శవాన్ని పోలీసులు గ్రామపంచాయతీ సిబ్బంది సహకారంతో బయటకు తీసి వివరాలు సేకరించారు. మృతుని వయస్సు 35 నుంచి 40 సంవత్సరాలు ఉంటుందని, చామనచాయ వర్ణం ముస్లీం వ్యక్తిగా గుర్తించారు. మృతుడు గోదుమ రంగు చొక్కా నలుపు రంగు జీన్స్‌ప్యాంట్ ధరించి ఉన్నాడని మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించి మార్చురీలో శవాన్ని భద్రపరచినట్లు తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని మృతునికి సంబంధించిన సమాచారం తెలిస్తే ఘట్‌కేసర్ పోలీసులకు తెలియజేయాలని ఘట్‌కేసర్ ఎస్ఐ శేఖర్ తెలిపారు.

## రామజన్మభూమి మట్టి, నీటితో స్థూపానికి పూజ

**ఘట్‌కేసర్, మార్చి 1, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం కొండాపూర్‌లోని కరసేవకుల స్మారక స్థూపం వద్ద రామజన్మభూమి మట్టి, నీటితో పూజలు చేశారు. అయోధ్యలో బాలరాముని దర్శనం చేసుకున్న కరసేవకులు కొండాపూర్‌లోని స్థూపం వద్ద అయోధ్యలోని సరయు నది నీరు, రాముడు నడయాడిన స్థలంలోని మట్టిని తీసుకువచ్చి స్థూపాన్ని సరయు నది నీటితో కడిగి, శ్రీరామ జన్మభూమి మట్టిని గు ంతతీసి వేశారు. శ్రీసాయిదత్తపీఠాధిపతి శ్రీశ్రీశ్రీ రామానంద ప్రభుజీ చేతుల మీదుగా మట్టి, నీటితో ప్రత్యేక పూజలు చేసి స్థూపం వద్ద పూజ గావించారు. ఈకార్యక్రమంలో ఘట్‌కేసర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు విప్పర్ల హనుమాన్, నాయకులు గుండ్ల అంజనేయులు, కోటేశ్వరరావు, సింగిరెడ్డి వెంకట్‌రెడ్డి, బొడె శ్రీనివాస్‌రావు, గుండ్ల రామతీర్థ, అంకం శ్యామ్‌కిరణ్, సాయికృష్ణ, సిద్ది రాజు, చుక్కల రవిశంకర్, శ్రీరాములు, దుర్గాప్రసాద్, ప్రసాద్‌జీ, కళ్లెం రవికాంత్‌రెడ్డి, కరసేవకులు, బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు, రామభక్తులు పాల్గొన్నారు.

## ఎదులాబాద్‌లో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని వినతి

**ఘట్‌కేసర్, మార్చి 1, ప్రభాతవార్త:** ఎదులాబాద్ గ్రామంలో గ్ర ంథాలయం ఏర్పాటు చేయాలని బిజెవైఎం నాయకులు ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డికి వినతిపత్ర ం అందజేశారు. ఘట్‌కేసర్ మండల పరిషత్ కార్యాలయంలోని ఎంపిపి చాంబర్‌లో వారు ఎంపిపి సుదర శన్‌రెడ్డిని కలిసి వినతిపత్ర ం అందజేసి సమస్యను వివరించారు. గ్రామంలో వివిధ పోటీ పరీక్షలకు నిరుద్యోగులు సిద్దం అవుతున్నారని వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఎదులాబాద్ పెద్ద గ్రామం కాగా విద్యార్థులు, యువకులు, నిరుద్యోగులు ఎక్కువగా ఉన్నారని, విజ్ఞానం పెంచుకోవడానికి అవసరమై గ్రంథాలయం అందుబాటులో లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఎదులాబాద్‌లో గ్రంథాలయం ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని వారు కోరగా ఎంపిపి స్పందిస్తూ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు చేసేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మేడ్చల్ జిల్లా యువమోర్చ కార్యదర్శి కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, నితీష్, మంజునాథ్‌లు పాల్గొన్నారు.

## చెత్తబుట్టల వినియోగంపై విద్యార్థులకు అవగాహన

**ఝరాసంఘం, మార్చి 1, ప్రభాతవార్త:** చెత్తబుట్టల వినియోగంపై మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రాథ మిక ఆరోగ్య కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జీవశాస్త్రం ఉపాధ్యాయులు రాంచందర్ భీంవంశీ ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చేరుకోగా డాక్టర్ రమ్య పరిసారాల పరిశుభ్రతకు చెత్త బుట్టల వినియోగం ఎంతో అవసరమని పేర్కొన్నారు. 9వ తగరతి పాఠ్యాం శంలో కరిగిపోయే చెత్త కరిగేపోని చెత్త పాఠ్యాంశాన్ని ఉపాధ్యాయులు రాం చందర్ భీంవంశీ క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించేందుకు విద్యార్థులను పిహెచ్‌సికి తరలించి అవగాహన కల్పించారు. పరిసరాల పరిశుభ్రతతోనే ప్రజల ఆరోగ్యం అందుబాటులో ఉంటుందని గుర్తు చేశారు. నేలలో కరిగి పోయే చెత్త కరిగిపోని చెత్తల గురించి అవగాహన కల్పించారు. ఆసుపత్రిలో 5 రకాల చెత్త బుట్టలను వినియోగిస్తామని, ఎర్ర చెత్తబుట్టలో మావన రక్త వ్యర్థపదార్థాలను, తెల్లని బెత్తబుట్టలో పదునైనసూదులు, పిపిటి వస్తువులు, నీటి చెత్తబుట్టలో లోహాలకు సంబంధించిన వ్యర్థాలు, ఆకుపచ్చ లేదా నల్లని చెత్తబుట్టలో సాధారణ వ్యర్థ పదార్థాలను వేస్తామని వివరించారు. ఆసుపత్రి కమ్యూనిటీ వైద్య అధికారి పి సుదర్శన్ మాట్లాడుతూ చెత్తబుటలో వ్యర్థ పదార్థాలు వేడయంతో రోగాలు రాకుండా పర్యావరణాన్ని కాపాడుకునే అవకాశాలు ఉంటాయన్నారు. ప్రతి ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తబుట్టలను వినియోగిస్తూ సమాజం పరిశుభ్రంగా ఉండేలా చూడాలని విద్యార్థులకు సూచించారు.

## మాజీ ఎమ్మెల్యే నారాయణరెడ్డికి ఘన నివాళులు

**పాపన్నపేట, మార్చి 1, ప్రభాతవార్త:** మెదక్ మాజీ ఎమ్మెల్యే నారాయణ రెడ్డి 24వ వర్ధంతివేడుకలను యూసుఫ్‌పేటలో శుక్రవారం జరుపుకున్నారు. నారాయణరెడ్డి సమాది వద్ద పూజలు నిర్వహించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి నియజకవర్గంలో చేపట్టిన అభి వృద్ధిని గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో మెదక్ మాజీ ఎమ్మెల్యే కలిదర్ రెడ్డి, నరేందర్‌రెడ్డి, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ యేసురెడ్డి, ఏడుపాయల వనదుర్గా ఆలయ కమిటి మాజీ చైర్మన్ నర్సింలుగౌడ్, డైరెక్టర్ వెంకోబ మధుసూదన్‌రెడ్డి,వెంకట్‌రాంరెడ్డి ఉన్నారు.

## నూతన వధూవరులకు పుస్తెలు, మెట్టెలు అందజేత

**కొల్చారం, మార్చి1 ప్రభాతవార్త:** మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన వడ్డె నర్సింలు, రాజమణి దంపతుల కుమార్తె సంగీత వివాహానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామిరెడ్డి రఘువీరారెడ్డి సహకారంతో శుక్రవారం రాంపూర్‌లోని వడ్డె నర్సింలు స్వగృహానికి వెళ్లి పుస్తెలు, మెట్టె లను బీజేపీ నాయకులు అందజేశారు.

# పట్టణ నర్సరీ స్థలం స్వాధీనం చేసుకున్న అధికారులు

### -ప్రవేశద్వారం ఏర్పాటు..ఆక్రమణ యత్నంపై చర్యలు

**ఘట్‌కేసర్, మార్చి 1, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఫ్రైమ్‌లాండ్ వెంచర్‌లోని పట్టణ నర్సరీని శుక్రవారం అధికారులు తిరిగి పునరుద్ధరించారు. ఫ్రైమ్‌లాండ్ వెంచర్‌లోని సర్వేనంబర్ 127/బి లోని 1-39 ఎకరాల డెలిటెడ్ (సీలింగ్) భూమిని ఘట్‌కేసర్‌కు చెందిన కందకట్ల మాధవరెడ్డి తనదంటూ ఆధీనంలోకి తీసుకోగా ఫిర్యాదులు రావడంతో మున్సిపల్ కమీషనర్ విచారణ జరిపించారు. డెలిటెడ్ స్థలం తాను కొనుగోలు చేశానని ఈస ్థలంలో నిర్వహిస్తున్న పట్టణ నర్సరీని ఖాళీ చేయాలని మున్సిపల్ అధికారులకు తెలియజేశారు. కాగా మున్సిపల్ కమీషనర్ సాబేర్‌ఆలీ ఏలాంటి ఆదేశాలు జారీ చేయకుండా మాధవరెడ్డి నర్సరీ ప్రవేశద్వారం తొలగించి మొక్కలను మరోపార్కు స్థలంలోకి తరలించే పనులు చేశారు. మాధవరెడ్డి తమకు దస్తావేజులు ఇవ్వలేదని ఫిర్యాదు, ఆరోపణలు రావడంతో ఎట్టకేలకు మున్సిపల్ కమీషనర్ సాబేర్‌ఆలీతో పాటు ప్రజాప్రతినిధులు శుక్రవారం నర్సరీని తిరిగి పునరుద్ధరించారు. డెలిటెడ్ స్థలంలో తొలగించిన నర్సరీ ప్రవేశద్వారాన్ని తిరిగి క్రేన్‌తో ఏర్పాటు చేసి మొక్కలను తీసుకువచ్చారు. మున్సిపల్ పరిధిలోని పార్కులకు రూ.10 లక్షలు వెచ్చించి డిజిటల్ సర్వే ద్వారా జియోటాగింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసి ఏలాంటి ఆక్రమణలు లేకుండా చర్యలు చేపడుతున్నామని ఛైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, కమీషనర్ సాబేర్‌ఆలీలు తెలిపారు. తన వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతేసేందుకు మాధవరెడ్డితో పాటు కొందరు కుట్ర పన్ని తప్పుడు ఆరోపణలు చేస్తూ సోషల్ మీడియాలో ప్రచారం చేయడం తగదని ఛైర్‌పర్సన్ అన్నారు. ఇప్పటి వరకు ఏలాంటి వ్యక్తుల నుంచి డబ్బులు పుచ్చుకోలేదని తనను రాజకీయంగా ఎదుర్కొనలేక బ్లాక్ మెయిల్ చేసే ప్రయత్నం చేస్తున్నారని తన భర్త జంగయ్యయాదవ్ తప్పు చేస్తే ఏశిక్షకైనా సిద్దంగా ఉన్నామని ఆమె స్పష్టం చేశారు. గత 4 సంవత్సరాలుగా మున్సిపాలిటీ అభివృద్దికి ఆహర్నిషలు కృషి చేస్తున్నామని ప్రజలు అసత్య ప్రచారాన్ని నమ్మకూడదని, పార్కుల పరిరక్షణ, అభివృద్దికి పాలకవర్గం సమిష్టిగా కృషి చేస్తుందని ఛైర్‌పర్సన్ తెలిపారు.

# విచ్చలవిడిగా చెట్ల నరికివేత...

### -యథేచ్ఛగా సరిహద్దులు దాటుతున్న కలప రవాణ

### -ఎడాపెడా చెట్ల నరికివేతతో పర్యావరణానికి ముప్పు

**కొడంగల్,మార్చి1 ప్రభాతవార్త**

పర్యావరణానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి.పచ్చదనంతో పాటు పరిశుభ్రతను కూడ పాటించాలి అంటు హరిత హరితం పేరుతో గ్రామగ్రామన మొక్కలు నాటేందుకు ప్రజల్ని చైతన్యవంతుల్ని చేయాలి.రాష్ట్రం స్వచ్ఛ రాష్ట్రంగా మారడానికి ప్రతి ఒక్కరు పాటు పడాలంటు ఓవైపు ప్రజాప్రతినిధులు మరోవైపు అధికారులు నిత్యం సమావేశాల్లో ప్రజలకు ఉకదంపుడు ఉపన్యాసాలతో చెప్పే ఆణిముత్యాలాంటి మాటలు.కానీ వారి మాటలు నీటిమూటలుగానే మిగిలిపోతున్నాయి.మొక్కలు నాటే సంగతి అటుంచితే..ఉన్న చెట్లనే కొందరు అక్రమార్కులు ఆదాయమే పరమావధిగా భావించి ప్రభుత్వ,అటవీశాఖ భూములు అనే తేడా లేకుండా పచ్చని చెట్లను విచ్చలవిడిగా నరికి ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేసి భారీగా సోమ్ము చేసుకుంటున్నారు.పచ్చని చెట్లను కాపాడాల్సిన అటవీశాఖలోని కొంతమంది కిందిస్దాయి ఉద్యోగులు అక్రమార్కులకు సహకారం ఇవ్వడంతో అక్రమ కలప వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా విరజిల్లుతుందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.అధికారులు నోరుమెదపని కారణంగా అక్రమార్కులు నియోజకవర్గ సరిహద్దు నుంచి లారీలపై వివిధ రకాల కలపను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు.నియోజకవర్గంలోని కొడంగల్,దౌల్తాబాద్ తదితర ప్రాంతాల నుంచి కలప వ్యాపారులకు కాసుల వర్షం కురిపిస్తున్నాయి.ఇక అటవీ ప్రాంతాల్లో సైతం కలపను వ్యాపారులు తరలిస్తున్నా అటవీశాఖ అధికారులు ఏమాత్రం చర్యలు తీసుకోవడం లేదు.ప్రభుత్వ నిభంధనల ప్రకారం రైతుల పొలాల్లో తప్ప వేప,జమ్మి,నేరేడు,చింత,టేకు,మంచిగంధం తదితర చెట్లు నరకాలన్నా రైతులు ప్రభుత్వ అధికారుల నుంచి అనుమతి తీసుకొని చెట్లను నరకాల్సి ఉంటుంది.అయితే ఇంతవరకు ఒక్కరు కుడా మండలాల రెవెన్యూ అధికారుల అనుమతి తీసుకున్న దాఖలాలు లేవు.ప్రభుత్వం నీరు,చెట్టు,స్వచ్ఛభారత్ కార్యక్రమం ద్వారా లక్షలాది మొక్కలు నాటుతున్నారు.వాటి సంరక్షణకు సరైన తీసుకోకుంటే ఎన్ని మొక్కలు నాటినా ఏమాత్రం ప్రయోజనం ఉండదు.నియోజకవర్గం నుంచి లారీలకు లారీల కలప అక్రమంగా తరలుతున్నా నెలకు వేలాది రూపాయల వేతనాలు తీసుకుంటున్న అటవీశాఖ అటవీశాఖ అధికారులు ఎవ్వరైనా సమాచారం ఇస్తే పట్టుకోవడం తప్పిస్తే తప్ప గట్టి నిఘాతో అక్రమ కలప రవాణాకు అడ్డుకట్ట వేయలేక పోతుండడం పలు అనుమానాలకు తావిస్తుంది.పరిస్దితి ఇలాగే ఉంటే భవిష్యత్తులో చెట్లు కనిపించే దాఖలాలు ఉండవు.సంభందిత అధికారులు చొరవచూపి అక్రమ కలప ఎగుమతులను అరికట్టి పచ్చదనం,పరిశుభ్రతపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

## అన్ని రంగాల్లో మండలాన్ని అభివృద్ధి చేస్తా

**నాగల్‌గిద్ద, మార్చి 1, ప్రభాతవార్త:**

మండలాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తామని, ప్రజలకు ప్రజాపాలన అందిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. శుక్రవారం ఎంపిపి అధ్యక్షులు మోతిబాయి రాథోడ్ అధ్యక్షతన నిర్వ హించిన మండల సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు లేక అవస్థలు పడాల్సి వస్తోందని సభ్యులు,అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తేగా స్పందించిన ఎమ్మెల్యే భవన నిర్మాణా లకు సంబంధించి నివేదిక ఇవ్వాలని ఎంపిడిఓకు సూచించారు. మన ఊరు మన బడి కార్యక్రమం లో పనులు చేయకున్నా బిల్లులు స్వాహా చేసారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే పరిశీలించి చర్యలు తీసుకోవాలని డిఈఓ వెంకటేశ్వర్లును ఆదే శించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి సభ్యులు రాజ్‌రాథోడ్,ఎంపిపి ఉపాధ్యక్షుడు పండరియాదవ్, తహసీల్దార్ షబానా, ఎస్ఐ సిద్దిరాములు, గుండేరావు, పండరినాథ్, నారాయణ జాదవ్, సంజీవ్ పాటిల్, ఎంపిడిఓ కవ్‌లాజ్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పల్స్‌పోలియోకు సర్వం సిద్ధం

**సిర్గాపూర్, మార్చి 1, ప్రభాతవార్త:** ఈ నెల 3వ తేదీ నుంచి 5వ తేదీ వరకు నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమం నిర్వాహణకు సర్వం సిద్ధం చేశామని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ విజయకుమార్ అన్నారు. శుక్రవారం పిహెచ్‌సిలో ఆశా వర్కర్‌లతో ప్రత్యేకంగా సమావేశం అయిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. మండలంలో 4806 కుటుంబాల్లో 5 సంవత్సరాల లోపు చిన్నారులు 2642 మంది ఉన్నారన్నారు. 2642మంది చిన్నారులకు విధిగా పల్స్‌పోలియో చుక్కలు వేసేలా చర్యలు తీసుకోవాలని, అందుకు తల్లిదండ్రులు సైతం సహకరించాలన్నారు.



# ఎవరికి ఏది దక్కునో...!

- నియమిత పదవులపై అగ్ర, మాజీ నాయకుల ఆశలు
- మున్సిపల్ ఛైర్మన్ పదవీ పై మొదలైన పైరవీలు
- 6 నెలలుగా ఖాళీగా ఉన్న వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ పదవీ
- ఆశలు పెంచుకుంటున్న ద్వితీయశ్రేణి నాయకులు

**షాద్‌నగర్, మార్చి 1, (ప్రభాతవార్త) :** కాంగ్రెస్ పార్టీలో సామాన్య కార్యకర్త నుంచి అగ్ర నాయకుడి వరకు ప్రతి ఒక్కరు అటూ రాష్ట్రంలో, ఇటూ నియోజకవర్గంలో అధికారంలోకి రావడమే లక్ష్యంగా పనిచేశారు. అనుకున్నట్లే పార్టీని అధికారం లోకి తీసుకువచ్చారు. ఇక ఇప్పుడు అగ్ర స్థాయి, ద్వితీయశ్రేణి నాయకులను నుంచి కింది స్థాయి నాయకుల వరకు అందరూ నియమిత పదవులపై, రాబోయే సర్పంచి, ఎంపీటీసీ, మున్సిపల్ ఎన్నికల్లో కీలక పదవులపై ఎవరికీ వారు తమ తమ స్థాయిలో ప్రయత్నాలు ముమ్మరం చేసుకుంటున్నారు.

**నామినేటెడ్ పదవీలపై....**

పదేళ్ల తరువాత రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి రావడంతో నియమిత పదవులపై అగ్ర, మాజీ నాయకులు తమ తమ స్థాయిలో పైరవీలు మొదలు పెట్టారు. పార్టీ నాయకులను, మంత్రులను, ముఖ్యమంత్రిని ప్రసన్నం చేసుకునే పనిలో నిమగ్నమైపోతున్నారు. నియోజకవర్గం నుంచి ప్రధానంగా మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి నామినేటెడ్ పదవీ ఆశిస్తున్న వారిలో ముందున్నారు. పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అగ్రనాయకులను, ముఖ్యమంత్రిని, మంత్రులను ఆయన విడివిడిగా కలుసుకుంటున్నారు. దీంతో ఆయనకు ముఖ్యమైన నామినేటెడ్ పదవీ రాబో తుందని స్థానికంగా చర్చలు మొదలయ్యాయి. నియోజకవర్గంలో పార్టీ గెలుపు కోసం కృషి చేసిన ప్రతాప్‌రెడ్డికి మంచి పదవీ వస్తుందని పార్టీ నాయకులు, కార్యకర్తలు పేర్కొంటున్నారు. అదేవిధంగా నామినేటెడ్ పదవీపై మరికొంత మంది సీనియర్ నాయకులు, నియోజకవర్గ స్థాయి నాయకులు తమ తమ ప్రయత్నాలు సహితం చేసుకుంటున్నారు.

**నియోజకవర్గ స్థాయిలో...**

నియోజకవర్గ స్థాయిలో సహితం వివిధ పదవుల కోసం ద్వితీయ శ్రేణి నాయకులు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం గత 6 నెలలుగా షాద్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవీ ఖాళీగా ఉంది. అదేవిధంగా రాబోయే సర్పంచి, ఎంపీటీసీ, మున్సిపల్ లలో కీలకమైన పదవులపై పలువురు నాయకులు ఆసక్తి చూపిస్తున్నారు. దీంతో నిత్యం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను ప్రసన్నం చేసుకుంటూ ఆయన వెంటే తిరుగుతున్నారు. ముఖ్యంగా మున్సిపల్ ఛైర్మన్ పదవీ కోసం అటూ సీనియర్ నాయకుడు చెంది తిరుపతిరెడ్డి, ఇటూ ఎన్‌ఎస్‌యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మోహన్ తీవ్రంగా తమ ప్రయత్నాలు చేస్తున్నట్లు స్థానికంగా చర్చించుకుంటున్నారు. వీరు ఇరువురు కూడా మొదటి నుంచి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వెంట ఉన్న నాయకులే కావడంతో ఎమ్మెల్యేకు ఎటూ తెల్చుకోలేని పరిస్థితి వస్తుందేమోనని పలువురు కాంగ్రెస్ నాయకులు చర్చించుకుంటున్నారు.

**మరీ వీరి పరిస్థితి ఏమిటో...?**

పార్టీ అధికారంలోకి రావడంతో సహజంగానే సర్పంచి, ఎంపీటీసీ, మున్సిపల్ తదితర ఎన్నికల సమయం వరకు కొత్త వారు పార్టీలో చేరే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇప్పటికే పలువురు తాజా మాజీ సర్పంచులు, ఎంపీటీసీ, ఇతర సీనియర్ నాయకులు పార్టీ మారడానికి సిద్దంగా ఉన్నట్లు సమాచారం. అయితే వారి చేరిక వల్ల తమకు అన్యాయం జరుగుతుందని మొదటి నుంచి పార్టీకి పనిచేసిన కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఇదే విషయమై సీనియర్ నాయకుడు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్‌గౌడ్, మరికొంత నాయకులు మొన్న జరిగిన కాంగ్రెస్ సభలో సహితం బహిర్గతం చేశారు. మొదటి నుంచి పనిచేస్తున్న నాయకులకు సరియైన గుర్తింపు ఇవ్వాలని, కష్టపడి పనిచేసేవారికి అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. ఎక్కడ అధికారం ఉంటే అక్కడ చేరి వారే పదవులు అనుభవిస్తారని, తమ లాంటి కష్టపడే వారు ఎప్పుడు కార్యకర్తలుగా ఉండాల అంటూ పలువురు కింది స్థాయి నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరి ఎవరికి ఏది దక్కునో... ఎవరు రాజకీయ చదరంగంలో కనుమరుగవుతారో వేచిచూద్దాం...

## ధరణి సమస్యలను అడిగి తెలుసుకున్న తహసీల్దార్

**సంగారెడ్డి టౌన్, మార్చి 1, ప్రభాతవార్త:** ధరణి సమస్యలను తహసీల్దార్ దేవదాస్ రైతులను అడిగి తెలుసుకున్నారు. సంగారెడ్డి పట్టణంలోని రాజంపేట లో రైతులకు కలుసుకుని ధరణితో కలుగుతున్న ఇబ్బందులను తెలుసుకున్నారు.

## జీరో విద్యుత్ బిల్లును అందజేసిన ఏఈ

**అమీన్‌పూర్, మార్చి1 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీల్లో భాగంగా గృహ జ్యోతి పథకం మార్చి 1వ తేదీ నుండి అమల్లోకి వచ్చింది. ప్రజా పాలన కార్యక్రమంలో గృహ జ్యోతి పథకానికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు గృహ జ్యోతి పథకంలో భాగంగా అమీన్‌పూర్ మండలంలో 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగించిన లబ్ధిదారులకు శుక్రవారం జీరో విద్యుత్ బిల్లును అమీన్‌పూర్ విద్యుత్ శాఖ ఏఈ మణికంఠ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస్ నగర్‌లో సిసి రోడ్డు పనులు ప్రారంభం

**రామచంద్రాపురం, మార్చి 1, ప్రభాతవార్త:** రామచంద్రాపురం డివిజన్ పరిధిలోన శ్రీనివాస్‌నగర్ కాలనీలో రూ. 40 లక్షలతో నిర్మించే సిసి రోడ్డు పనులకు కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ శుక్రవారం భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పుష్పనగేష్ మాట్లాడుతూ గతంలో వేసిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్ లైన్‌తో రోడ్డు ధ్వంసం కాగా ప్రజలు పడుతున్న ఇబ్బందులను బస్తీదర్శన్‌లో తెలుసుకుని సిసి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించుకుని పనులు ప్రారంభించినట్లు పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని శ్రీనివాస్‌నగర్‌కాలనీ 8వ బ్లాక్ లో వివేకానంద స్కూల్ ముందు, వెనుకాల, పాత విజయకుమార్ ఆసుపత్రి ముందు భాగాల్లో సిసి రోడ్డును నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు.



మాట్లాడుతున్న నరేందర్

## విద్యార్థి దశ నుంచే బ్యాంకు సేవలను వినియోగించుకోవాలి

**తెలంగాణ గ్రామీణ బ్యాంకు బార్వాద్ బ్రాంచ్ మేనేజర్ నరేందర్**

**కోట్‌పల్లి,మార్చి 01, ప్రభాతవార్త;** బ్యాంకు సేవలను విద్యార్థి దశ నుండే బ్యాంకు సేవలను వినియోగించుకోవాలని తెలంగాణ గ్రామీణ బ్యాంకు బార్వాద్‌బ్రాంచ్ మేనేజర్ నరేందర్ అన్నారు. శుక్రవారం నాడు కోట్‌పల్లి మండల పరిధిలోని బార్వాద్ జిల్లా పరిష త్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యతవారోత్స వాల సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో అయన పాల్గొని అయన మాట్లాడారు.విద్యార్థి దశ నుండే బ్యాంకు లావాదేవీల పట్లపూర్తిగా అవగాహన కలిగి ఉండి ప్రజలు ప్రతి ఒక్కరు బ్యాంకులో ఖాతాను ప్రారంభించాలన్నారు. ప్రతి ఒక్కరు పొదుపును పాటించి దేశ ప్రగతికి వ్యక్తిగత జీవితాలకు దోహదపడేలా ఆర్థిక క్రమ శిక్షణను అలవర్చుకోవాల న్నారు.విద్యార్థులు చిన్ననాటి నుండే డబ్బులు పోగు చేయడం అలవాటు చేసుకున్నట్లు యితే భవిష్యత్తకు బంగారు బాట వేసుకున్నట్లేనని డబ్బులు తన దగ్గర ఉంటే తరిగిపోతాయని దేశా అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు.వ్యక్తిగత ప్రయోజనాలు చేకూరుతా యని విద్యార్థులు ప్రతి ఒక్కరు బ్యాంకు ఖాతాలను ప్రారంభించాలని అయ నపేర్కొన్నారు, ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు సీఎచ్ వెంకట్‌రత్నం, సీనియర్ ఉపాధ్యాయులు వేణుగో పాల్, రాంచంద్రయ్య, అనిత,రాజశేఖర్, విజయ, బ్యాంకు సిబ్బంది వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు,

## వక్ఫ్ బోర్డు భూములను కాపాడండి



మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ముస్లీంలు

**ఆమనగల్లు, మార్చి01, ప్రభాతవార్త:** వక్ఫ్‌బోర్డు భూములు అన్యా క్రాంతం కాకుండా కాపాడాలని కోరుతూ శుక్రవారం ముస్లీం సోదరు లు అధికారులను కోరారు. జామా మసీదు కమిటీ అధ్యక్షుడు ఎండి మాసూమ్, గౌస్ మైనోద్దిన్, ఖాదర్‌ఖాద్రి నేతృత్వంలో ముస్లీం సోద రులు మున్సిపాలిటీ కమీషనర్ వసంత, ఎస్సై బాల్‌రాంనాయక్, తహశీల్దార్‌లకు వినతిపత్రం అందజేశారు. పట్టణంలోని వక్ఫ్‌బోర్డు భూములను కొంతమంది కబ్జా చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని, వీటిని అడ్డుకునేందుకు చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

## ఇబ్రహీంపట్నం సిఐగా సత్యనారాయణ

**ఇబ్రహీంపట్నం మార్చి 1, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం సిఐగా బి.సత్యనారాయణ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.ఇక్కడ పని చేస్తున్న సిఐ సైదిరెడ్డి బదిలీపై సరూర్ నగర్ పోలీస్ స్టేషన్‌కు పంప డంతో ఆ స్థానంలో సత్యనారాయణను నియమించారు. ఈ సంద ర్భంగా సిఐ మాట్లాడుతూ..శాంతి భద్రతలు విషయంలో రాజీలే కుండా పనిచేస్తామన్నారు. అసాంఘీక కార్యక్రమాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. శాంతి భద్రల పరిరక్షణకు అం దరూ పోలీసులకు సహకరించాలని తెలిపారు. బాధ్యతలు స్వీకరిం చిన సిఐకు ఎస్ఐలు మారయ్య, మైబెల్లి, రామకృష్ణ, నాగరాజు తోటి సిబ్బంది అభినందనలు తెలిపారు.

## జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షుడికి సన్మానం



**చౌడపూర్ మార్చి1,ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షుడిగా నియమితులైన గోవింద్ నాయక్‌ను చౌడపూర్ మండల అధ్యక్షుడు బందయ్య ఆధ్వర్యంలో సన్మానించారు.బందయ్య మాట్లా డుతూ...అధ్యక్షుడిగా గోవింద నాయక్ సేవలు బిజెపి పార్టీకి అవసరమని ,జిల్లాలో పార్టీ బలోపేతానికి గోవింద నాయక్ కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి శ్రీనివాసులు,మండల ప్రధాన కార్యదర్శి పాల రాజశేఖర్,యువ మోర్చా మండల అధ్యక్షుడు శరత్,యువ నాయకులు,శీను ,సింగర మౌని,సత్తయ్య,యాదగిరి,శీను,పాల్గొన్నారు.

## రాజేందర్‌రెడ్డి ఆశయసాధనకు కృషిచేద్దాం

**చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య**



రాజేందర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య తదితరులు

**చేవెళ్ల, మార్చి 1 ప్రభాతవార్త :** స్వర్గీయ పట్నం రాజేందర్‌రెడ్డి ఆశ య సాధనకు కృషిచేద్దామని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నా రు. శుక్రవారం చేవెళ్ల మండల కేంద్రంలో స్వర్గీయ పట్నం రాజేం దర్‌రెడ్డి 36వ వర్థంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి మంగలి బాల్‌రాజ్,బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభా కర్, నాయకులు యాదగిరి,నరేందర్‌గౌడ్,రవీందర్,ఎంపిటిసి చారి, వెం కటేష్, ప్రసాద్,ఎల్లయ్య,డిఎం చందు, రాజు పాల్గొన్నారు.

## అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శ్రీకారం

**కంది, మార్చి 1, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని 12వవార్డు సుభాష్ చంద్రబోస్ కాలనీలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శుక్రవారం శ్రీకారం చుట్టారు. 10 లక్షల రూపాయల ప్రత్యేక నిధులతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించినట్లు ఎంపిపి అధ్యక్షులు సరళాపుల్లారెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ క్రిష్ణగౌడ్, ఎంపిపి ఉపాధ్యక్షులు లక్ష్మన్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి విద్యాధర్, బిల్ కలెక్టర్ మల్లేశం, మాజీ ఉప సర్పంచ్ ఖాజాఖురేషి, వార్డు సభ్యులు ఆనంద్‌రావు, జంగయ్య మురళిధర్ రెడ్డి, మహేందర్ యాదవ్, మహ్మద్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# నందిగామ నందనవనం..!

## పచ్చదనం పరిశుభ్రతలో పాఠశాల ఆదర్శం

**నందిగామ, మార్చి 1, ప్రభాతవార్త** విద్యార్థులకు చక్కటి బోధన ఆహ్లాదాన్ని ఆనందాన్ని కలిగించే ఈ పాఠశాల ఆవరణలో కనువిందు చేసే మొక్కలు నీడనిచ్చే చెట్లతో నిండిన సరస్వతి నిలయం ఎంతో మంది విద్యార్థులకు విద్యాసు గంధా లను అందిస్తూ ఇతర పాఠశాలలకు ఆదర్శంగా నిలిచింది. నందిగామ మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాథమికోన్నత పాఠశాల ఆవర ణలో మొక్కలు చెట్లతో నిండి నందనవనాన్ని తలపిస్తున్నాయి.



చెట్లతో నిండిఉన్న నందిగామ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల

### విద్యార్థుల భాగస్వామ్యం

విద్యార్థులకు బోధనతోపాటు పరిశుభ్రత పర్యావరణ పరిరక్షణ అం శాలపై ప్రత్యేక శిక్షణ ఇస్తూ వారి అభివృద్ధికి దిశా నిర్దేశం చేస్తున్నా రు. నీటి సంరక్షణ వ్యర్థ పదా ర్థాల వినియోగం, శక్తి సంరక్షణ జీవవై ద్యం మన సంస్కృతి వారసత్వ సంపద తదితర అంశాలపై అవగాహన పెంచడంలో హెడ్మాస్టర్ సుధాకర్ వారి ఉపాధ్యా యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ఇందులో నీటి దుర్వినియోగాన్ని అరికట్ట డం చెత్తను సేకరించి దానితో కంపోస్ట్ తయారీ పరిసరాల పరిశు భ్రత వ్యక్తిగత పరిశుభ్రత వంటి విధానాలను ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థులకు అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలు చేయడం అభినందనీయం.

### పచ్చని చెట్లతో నిండి నందనవనం

చక్కటి ఆరోగ్యవంతమైన వాతావరణం ఏర్పాటు కోసం పాఠశాల ఆవరణలో పం డ్లు పూల మొక్కలతో నందనవనాన్ని తలపిస్తుంది. ఇంటి వాతావరణానికి పాఠశా ల వాతావరణానికి భిన్నంగా ఉండటం తో పాఠశాలను వదిలిన ఇళ్లకు వెళ్లకుండా విద్యార్థులు అవరణలోనే గడపడానికి ఇష్టపడుతున్నారు. పర్యావరణాన్ని పరిరక్షిం చే దిశగా విద్యార్థులను ప్రోత్సహించడం మొక్కల పెంపకంలో భాగస్వాముల ను చేయడం ద్వారా మొక్కల పెంపకంపై విద్యార్థుల్లో ఆసక్తి పెరిగింది. గత బిఆర్ ఎస్ ప్రభుత్వంలో హరితహారంలో నాటిన మొక్కలు నేడు వక్షాలుగా మారి నీడను స్వచ్ఛమైన గాలిని ఇస్తున్నా యి. సకల జీవకోటికి ప్రాణదారం ఆయన మొక్కలు ఏపుగా పెరగ డంతో పాఠశాలకు వచ్చే విద్యార్థుల పేరెంట్స్ హర్షం వ్యక్తం చేస్తు న్నారు. పాఠశాలలో మాజీ సర్పంచ్ జిల్లెల్ల వెంకటరెడ్డి సరస్వతి విగ్రహాన్ని ఏర్పా



హైస్కూల్‌ల్లో ఉన్న సరస్వతి విగ్రహం పూజల్లో తాజా మాజీ సర్పంచ్ జిల్లెల్ల వెంకటరెడ్డి తదితరులు

టు చేశారు. ప్రతిరోజు విద్యార్థులు తరగతి గదులకు వెళ్లే ముందు సరస్వతి మాతను దర్శించుకుని వెళ్లడం రివాజుగా మారింది. పాఠశాల ప్రగతిలో జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్ తాజా మాజీ సర్పంచ్ జిల్లెల్ల వెంకటరెడ్డి మాజీ విద్యాకమిటీ చైర్మన్ జాం గారి రాములు ప్రజాప్రతినిధులు గ్రామస్తుల సహకారం పాఠశాలను నందనవనంగా తీర్చిదిద్దడానికి దోహదపడిందని అనడంలో ఎంత మాత్రమూ అతిశయోక్తి లేదు.




శిక్షణ కార్యక్రమంలో సూచనలు ఇస్తున్న వ్యవసాయ శాస్త్రవేతలు, పాల్గొన్న రైతులు,ప్రజలు

## సేంద్రియ వ్యవసాయంతో రైతులకు, ప్రజలకు మేలు

**వ్యవసాయ శాస్త్రవేత్తలు దివ్యజ్యోతి, రేష్మరాజ్**

**మొయినాబాద్, మార్చి 1, ప్రభాతవార్త:** సేంద్రీయ వ్యవసాయంతో రైతులకు ప్రజలకు మేలు జరుగుతుందని రాజేంద్రనగర్ అగ్రికల్చర్ యూనివర్శిటీ వ్యవసా య శాస్త్రవేతలు దివ్యజ్యోతి రేష్మరాజ్‌లు తెలిపారు. శుక్రవారం మొయినాబాద్ మండలంలోని కేతిరెడ్డిపల్లి రైతు వేదికలో రైతులకు శిక్షణ కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి రాగమ్మ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల నిద్దేశించి వారికి ప్రత్యేకంగా రాజేంద్రనగర్ నుంచి వచ్చినటువంటి వ్యవసాయ శాస్త్రవేత్తలు సేంద్రియ వ్యవసాయం వల్ల కలిగే లాభాలను రైతులకు వచ్చే నష్టాలు వాటిపై ప్రత్యేకశిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితిలో రసాయన ఎరువులు మరియు పురుగుల మందులు వాడకం వలన ప్రజలు అనార్యోగ సమస్యల పాలవుతున్నారని కాబట్టి రైతులు రసాయన ఎరువు లు మరియు పురుగుల మందులు వాడకం తగ్గించి సేంద్రియ వ్యవసాయం వైపు దృష్టి సారించాలని తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించి జీవన ఎరువు లు అజటి డాక్టర్ రైజోలియం పిఎస్బి మరియు జీవరసాయనాలు హైకోర్టు ధర్మ సుడోమెనాస్ ఫ్లోరిన్ సెట్ వర్మ కంపోస్ట్ లాంటి ఎరువులలను వాడి రైతులు నాణ్యమైన దిగుబడులు సాధించాలని అదేవిధంగా భూమి ఆరోగ్యం ప్రజలు ఆరోగ్యం ప్రకృతిని కాపాడుకోవడానికి ప్రతి ఒక్క రైతు కృషి చేయాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతలు సునీల్‌కుమార్ మరియు ఆ యా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పేకాటరాయుళ్ల అరెస్ట్



పోలీసుల అదుపులో ఉన్న పేకాటరాయుళ్లు

**మొయినాబాద్, మార్చి 1, ప్రభాతవార్త:** పక్కా సమాచారంతో పోలీసులు మెరు పుదాడి చేయగా పేకాటరాయుళ్లు పట్టుబడ్డారు. ఈ సంఘటన మొయినాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మండలంలోని హిమాయత్‌నగర్ గ్రామ రెవెన్యూలో శుక్రవారం నాడు ఖాళీ స్థలంలో ఐదుగురు కలిసి పేకాటాడుతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. పోలీసులు వెంటను అక్కడికి చేరుకోగా హిమైత్ నగర్ గ్రామానికి చెందినటువంటి ఐదుగురు వ్యక్తులు గ్రామ శివారులో ఓపెన్లో పేకాట ఆడుతున్న మహేందర్, నాగేష్, మల్లేష్, శ్యామ్ మరియు రాజు పట్టుబడ్డారు. వారిని పోలీసులు అదుపులోకి తీసుకుని అక్కడ ఉన్నటువంటి ఆటగాళ్ల వద్ద కొంత నగదు స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. కేసు మోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## బోడంపాటి సేవలు మరువలేనివి

**- బీఆర్ఎస్ సీనియరర్ నాయకుడు మురలీ యాదవ్**

**కొందుర్గు, మార్చి 1, (ప్రభాతవార్త) :** తొలి మలి దశ తెలంగాణ ఉద్యమకారుడు మాజీ సర్పంచి, మాజీ మండల ప్రాదేశిక సభ్యులు దివంగత బోడంపాటి మధు సూదన్‌రెడ్డి చేసిన సేవలు మండల ప్రజలు మర్చిపోలేరని బీఆర్ఎస్ నియో జకవర్గం యువ నాయకుడు మురళీకృష్ణయాదవ్ కొనియాడారు. దివంగత మధుసూదన్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు మండల పరిధిలోని రాంచంద్రాపూర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. మండల వైస్ ఎంపీపీ రాజేషన్ పటేల్, బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, విండో వైస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, షాద్‌నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎం.ఎస్ నటరాజన్, మాజీ ఎంపీటీసీ బొడంపాటి విఠలమ్మ, రవీం దర్, చంద్రశేఖర్‌రెడ్డి, ఎర్రం రాజా రామేశ్వర్‌రెడ్డి, రెడ్డి నర్సింలు, గుర్ల రాంచం ద్రయ్య, గుర్ల గణేష్, బొగళ్ల రాములు, సాయిరెడ్డి, కృష్ణారెడ్డి, యాదయ్య, దర్గా రాంచంద్రయ్య, మన్నె నారాయణ, చిపిరి రవి, మాడమోని శేఖర్,, సురేష్, తదితరులుపాల్గొన్నారు.

### ఉజ్జంపాడ్‌లో వాల్మీక ఆలయ నిర్మాణానికి భూమి పూజ

**సిర్గాపూర్, మార్చి 1, ప్రభాతవార్త:** మండలంలోని ఉజ్జంపాడ్‌లో వాల్మీకి మందిర నిర్మాణానికి శుక్రవారం భూమి పూజా కార్యక్రమాలు నిర్వహిం చారు. భారత జాగృతి సంగారెడ్డి జిల్లా యువజన అధ్యక్షులు అరుణ్‌రాజ్ శేరికార్ తన సొంత నిధులతో ఆలయ నిర్మాణానికి ముందుకు రావడంతో శుక్రవారం మందిర నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు, గ్రామస్థులు, పంచాయితీ కార్యదర్శి సుషమ తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో వాల్మీకి ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టడంతో గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



పోల్కంపల్లి ప్రభుత్వ పాఠశాలలో మాక్ పోలింగ్‌లో పాల్గొన్న విద్యార్థులు

## పాఠశాలలో మాక్ పోలింగ్

**ఇబ్రహీంపట్నం మార్చి 1, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని పోల్కంపల్లి ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం మాక్ పోలింగ్ నిర్వహించారు. ఎన్నికల నిర్వాహణ, పోలింగ్, ఈవిఎంలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థులు మాక్ పోలింగ్‌లో ఉత్సాహంగా పాల్గొన్నారు. నామినేషన్లు దాఖలు, బ్యాలెట్ పేపర్ ద్వార, ఈవిఎంల ద్వార ఓటు వేయడం, ఓట్ల లెక్కింపు, గెలుపొందిన అభ్యర్థుల ధృవీకరణ ప్రతాలు జారీ చేసే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు ఉత్సాహంగా మాక్ పోలింగ్ కార్యక్రమంలో పాల్గొని ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఇందిరా, హలీమ్, దత్తాత్రేయ, అశ్విని కార్యక్రమాన్ని పర్యావేక్షించారు.

## దేవాలయ భూములు కాపాడండి



దేవుని భూమి కాపాడాలంటూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న ఆరుట్ల గ్రామస్తులు

**ఇబ్రహీంపట్నం మార్చి 1, ప్రభాతవార్త:** కలెక్టర్ సారూ దేవుని భూములు కాపా డండి అంటూ శుక్రవారం ఆరుట్ల గ్రామస్తులు రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు విన్నవిం చుకున్నారు. మంచాల మండలం ఆరుట్ల గ్రామ రెవెన్యూ పరిధిలోని పాత సర్వే నెంబర్ 711/1,711/2, కొత్త సర్వే నెంబర్ 1581,1582 లోని 12.12 ఎకరాల విస్తీర్ణంగల దేవుని భూమి కొందరు అక్రమార్కులు కాజేసినట్లు ఫిర్యాదులో పేర్కొ న్నారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిదిలోని శ్రీ రామచంద్ర స్వామి పేరుమీది భూమి కొందరు అక్రమార్కులు అధికారులు ఆ ఆలయ పూజారులతో కుమ్మక్కై రామచంద్ర చారి పేరుమీద నకిలీ పత్రాలు సృష్టించి అమ్మకాలు జరిపారు. దీనిపై ఈ భూమిని కొనుగోలు చేసిన వ్యక్తులు హైకొర్టును ఆశ్రయిం చినట్లు వివరించారు. కాగా దేవుని భూమి కాపాడాలంటూ ఆరుట్ల గ్రామస్తులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. దీనిపై మంచాల మండల తహసీల్దార్‌కు వినతీ పత్రం సమర్పించారు. దేవుని భూమిని కాజేసిన వారిపై వారికి సహకరించిన అధికారులుపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో ఆరుట్ల గ్రామ మాజి సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, మాజి ఉపసర్పంచ్ పాండాల జంగయ్య, ఎంపిటిసి చీరాల రమేష్ గ్రామస్తులున్నారు.

## గుండ్లపోచంపల్లి మున్సిపల్ బడ్జెట్ సమావేశం

**మేడ్చల్, మార్చి 1. ప్రభాతవార్త ః** గుండ్లపోచంపల్లి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన బడ్జెట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 2024=25 సంవత్సరానికి 20. కోట్ల ఆర్థిక బడ్జెట్‌ను కేటాయిస్తూ సభ్యులు తీర్మాణం చేసి ఆమోదించారు. అనంతరం కౌన్సిల్ సమావేశం నిర్వహించి వచ్చే ఆర్థిక సంవత్సరంలో పురపాలక సంఘం ఔట్ సోర్సింగ్ సిబ్బంది వేతనాలు, నీటి నిర్వహణ, కార్యాలయ నిర్వహణ, సానిటేషన్, విధ్యుత్ చార్జీలు, వీధి దీపాల రిపేర్లు తదితర పనులకు నిధుల ఖర్చు చేయుటకు సభ ఆమోదం తెలిపింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ ప్రభాకర్, కమిషనర్ రాములు, కౌన్సిలర్లు జైపాల్‌రెడ్డి, పెంటయ్య, బాల్‌రాజ్, హేమంత్‌రెడ్డి, హంసరాణి, కో ఆప్షన్ సభ్యులు జయశ్రీ, దేవేందర్, షహనా బేగం, మేనేజర్ శ్రీనివాస్ గౌడ్, డీఈ దుర్గాప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి



పథకాల గురించి ప్రజలకు వివరిస్తున్న బీజేపీ నాయకులు

## ఇన్ముల్‌నర్వలో లబర్ది సంపార్క్ ప్రారంభం

**కొత్తూర్, మార్చి 1, ప్రభాతవార్త :** కొత్తూర్ మండలంలోని ఇన్ముల్‌నర్వ గ్రామంలో లబర్ది సంపార్క్ ఇంటి ఇంటి కార్యక్రమాన్ని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దేపల్లి ఆశోక్‌గౌడ్ ప్రారంభించారు. దేశంలో మన ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రవేశపెట్ట న పథకాలు లబ్దిపొందిన ప్రజల ఇంటికి వెళ్లి వారిని పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. కిసాన్ అలాగే రూరల్ డవలప్‌మెంట్ ప్రోగ్రాం చాలా బాగున్నాయని లబ్దిపొందిన వాళ్లు సంతోషం వ్యక్తం చేశారు. మరోసారి మోడీకి మా ఓటు అని ప్రజలు చెప్తున్నారన్నారు. మోడీ పరిపాలన చాలా బాగుం దని ప్రజలు సంతోషం వ్యక్తపరుస్తున్నారు. దేశం కోసం మోడీ, మోడీ కోసం మనం ముచ్చటగా మూడవసారి ప్రధానమంత్రి మోడీ కావాలం టే బీజేపీకి ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈకార్యక్రమంలో మహిళా మోర్చా నాయకురాలు నందిగామ మాజీ ఎంపీటీసీ దేపల్లి జ్యోతి, రం గారెడ్డి జిల్లా ఓబీసీ అధికార ప్రతినిధి రమేష్, రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధికార ప్రతినిధి కుమార్‌నాయక్, జిల్లా ఓబీసీ కార్యదర్శి మహేష్, కొత్తూర్ మండలం యువమోర్చా అధ్యక్షులు గణేష్, సీని యర్ నాయకులు రంజిత్‌గుప్తా, యువనాయకులు ప్రశాంత్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

## ఆస్తి పన్ను అపరాధ రుసుంపై భారీ రాయితీ

**శంకర్‌పల్లి, మార్చి 1 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆస్తిప న్ను అపరాధ రుసుంపై భారీ రాయితీని ప్రకటించినందున ఈ అవకా శాన్ని అవసరమైన అందరు సద్వినియోగం చేసుకోవాలని శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ కోరారు. మున్సిపల్ అభివృద్ధిలో భాగంగా ప్రజలంతా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆస్తిపన్ను చెల్లిం చాలని కోరారు. సకాలంలో పన్నులు చెల్లించడం వల్ల అన్ని రంగాల్లో మున్సిపాలిటీని ముందుకు తీసుకెళ్లేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. మున్సిపాలిటీలో ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఉన్నతాధికారులతో ఆ సమస్యలు గురించి వివరించి త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. ప్రజలంతా పన్నులు సకాలంలో చెల్లించి పురపాలక అభివృద్ధికి భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఐఎన్‌టియుసి జనరల్ సెక్రటరీగా అనంతరెడ్డి

**శంకర్‌పల్లి, మార్చి 1 ప్రభాతవార్త:** ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూని యన్ కాంగ్రెస్ (ఐఎన్‌టియుసి) జనరల్ సెక్రటరీగా శంకర్‌పల్లి మున్సి పల్‌కు చెందిన సీనియర్ నాయకులు శేరి అనంతరెడ్డి నియమితుల య్యారు. చేవెళ్ల నియోజకవర్గం పార్టీ ఇన్‌చార్జి పామెన భీమ్‌భరత్ శుక్రవారం నాడు శేరి అనంతరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో కష్టపడిన వారికి ఖచ్చితంగా పదవులు వస్తాయని అన్నారు. పార్టీ కోసం కార్యకర్తలంతా నిస్వా ర్థంగా అహర్నిశలు కష్టపడి పని చేయాలని కోరారు. ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డికి అండగా నిలవాలని అన్నారు. దేశంలోనే యంగ్ డైనమిక్ సిఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ రాష్ట్రానికి ఉన్నారని అన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు జనార్ధన్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి ఎజాస్‌లు మాట్లాడుతూ శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలో అన్ని పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలోకి జోరుగా వలసలు జరుగుతున్నాయని, ఇన్‌చార్జి భీమ్‌భరత్ సారథ్యంలో చేవెళ్ల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముం దుకు తీసుకెళదామని అన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కానుకగా ఇద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయ కులు రవీందర్‌రెడ్డి, కౌన్సిలర్లు రాము, తాఫిక్, ప్రశాంత్, బల్వం త్‌రెడ్డి, మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్ పోరాట యోధులకు నివాళ్ళు



అమరుల చిత్ర పటానికి నివాళ్ళు అర్పిస్తున్న ఎంఆర్‌పీఎస్, మహాజన్ సోషలిస్టు పార్టీ నాయకులు

**వికారాబాద్,మార్చి 01, ప్రభాతవార్త:** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధనలో ఎమ్మార్పీఎస్ ఉద్యమకారులు ఉద్యమమే ఊపిరిగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ లక్ష్యంగా తమ ప్రాణాలను త్యాగం చేసి అసు వులు భాసిన మాదిగ అమరవీరులకు వికారాబాద్ జిల్లా ఎమ్మా ర్పీఎస్, ఎంఎస్‌పి జిల్లా కమిటీ నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు పి.ఆనంద్ మాట్లాడుతూ, ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో అసువులు భాసిన అమరుల త్యాగాలు వృధా కావు అని, త్వరలోనే సాకారం అవుతాయన ఆశాభా వం వ్యక్తం చేశారు. అమరుల కుటుంబ సభ్యులకు మాదిగ జాతి మొత్తం తోడు ఉంటదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్టు పార్టీ మహిళా నాయకురాలు పుష్పరాణి, వికారాబాద్ మండల ఇన్చార్జి మల్లేష్, మాదిగ లాయర్స్ ఫెడరేషన్ నాయకులు చంద్రశేఖర్, శ్రీనివాస్, లోక్ జనశక్తి పార్టీ వైస్ ప్రెసిడెంట్ మిద్దె రాములు, నాయకులు అన్వర్, అజీజ్, నరసింహారెడ్డి, చంద్రశేఖర్, మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు పి.నర్సింలు, కార్మిక నాయకులు శంకర్, గోవర్ధన్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మల్చెల్మలో విద్యార్థుల మాక్ పోలింగ్

**జహీరాబాద్, మార్చి 1,ప్రభాతవార్త:** మండలంలోని మల్చెల్మలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం 9వ తరగతి విద్యార్థులచే మాక్ పోలింగ్ నిర్వహించారు. సాంఘీక శాస్త్ర ఉపాధ్యా యులు తులసీరామ్ రాథోడ్ ఆధ్వర్యంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు కె.అనిత కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా ఓటర్లుగా 6,7,8వ తరగతి విద్యార్థులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. కార్యక్రమంలో ఉపా ధ్యాయులు పుష్పలత, శ్రీనివాస్, సుజాత్ అలీ, అబ్దుల్ జలీల్, అబ్దుల్ సమీ, హీరాలాల్‌చవాన్, సమీనాజాబిన్, నర్సింహారెడ్డి, లలిత పాల్గొన్నారు.

## మన్‌సాన్‌పల్లిలో ధరణి స్పెషల్ డ్రైవ్

**మునిపల్లి, మార్చి 1,ప్రభాతవార్త:** మండలంలోని మన్‌సాన్‌పల్లి గ్రామం లో శుక్రవారం ధరణిపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మొదటి రోజైన శుక్రవారం గ్రామసభను నిర్వహించి ప్రజలకు పలు విషయాలపై తహసీల్దార్ తేన్మోలి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## కడ్పల్‌లో రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపన

**సిర్గాపూర్, మార్చి 1, ప్రభాతవార్త:** మండలంలోని కడ్పల్‌లో నూతనం గా నిర్మించిన ఆలయంలె రేణుక ఎల్లమ్మ విగ్రహాన్ని వేదమంత్రాలు వల్లిస్తూ ప్రతిష్టించారు. గ్రామస్థులు మడి ఆచారాలతో పూజలో పాల్గొని అమ్మ వారిని ప్రతిష్టించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి అబి షేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తమ మొక్కులు చెల్లించుకున్నారు.



పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథక పరిశీలనకు తరలి వెళుతున్న ఎమ్మెల్యే, తదితరులు

## కేసీఆర్ కుటుంబం రాష్ట్రాన్ని దోచుకొని దాచుకున్నారు

### - ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, మార్చి 1, (ప్రభాతవార్త) :** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో దోచుకోవడం, దాచుకోవడమే జరిగిందని, కోట్లాడి సాధించుకున్న తెలంగాణను ప్రజలు కేసీఆర్ చేతిలో పెడితే పదేళ్ల పాలించి అందరినీ నట్టేటా ముంచారని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆరోపించారు. సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఉమ్మడి పాలమూరు జిల్లాల ఎమ్మెల్యేలతో కలిసి ఛలో పాలమూరు ఎత్తిపోతల పథక పరిశీలన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్థానిక నాయకులు, కార్యకర్తలతో పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. క్యాంపు కార్యాలయం నుంచి పట్టణ ముఖ్యకూడలీ వరకు పాదయాత్రగా బయలుదేరి అక్కడి నుంచి నల్ల దుస్తులు, నల్ల వాహనాలలో పాలమూరు ఎత్తిపోతల పథకంలో భాగంగా కారివేన వద్ద చేపడుతున్న రిజయర్ పరిశీలనకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా స్థానిక ముఖ్యకూడలీలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్థానిక మీడియాతో మాట్లాడుతూ... గత ప్రభుత్వ పాలనలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో చేసిన తప్పులను ప్రజలకు వివరించడానికే ఈ పరిశీలన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆయన వివరించారు. మొదటగా కారివేన అక్కడి నుంచి ఉద్దండపూర్, లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు స్థలాలను పరిశీలించడం జరుగుతుందన్నారు. నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రాంతాన్ని ఉత్తర, దక్షిణ తెలంగాణగా విభజించి పాలించడాని, దక్షిణ తెలంగాణపై సవితి తల్లి ప్రేమ చూపించారని ఆయన మండిపడ్డారు. పాలమూరుకు చేసిన అన్యాయాన్ని ప్రజలు మర్చిపోలేదని, ఇక్కడ మొహం చూపించలేకనే నల్గొండలో మీటింగ్ ఏర్పాటు చేసుకున్నారని ఆయన కేసీఆర్ తీరును ఎండగట్టారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షను కేసీఆర్ తన కుటుంబ సభ్యుల అభివృద్ధి కోసం తాకట్టు పెట్టారని, పాలమూరు మోసం చేశారని ఆయన విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నల్గొండ సభలో మాట్లాడుతూ 80 శాతం పనులు పూర్తి అయ్యాయని పచ్చి అబద్దాలు మాట్లాడాడరని ఆయన ఎద్దేవాచేశారు. గత ప్రభుత్వం చేసిన అవినీతి అక్రమాలపై అసెంబ్లీలో శ్వేతపత్రం సహితం విడుదల చేయడం జరిగిందని ఆయన వివరించారు. అసెంబ్లీలో కీలకమైన ప్రతిపక్ష హోదాలో ఉన్న కేసీఆర్ ఒక్కసారి కూడా అసెంబ్లీకి రాలేదని ఆయన తనదైనా శైలిలో విమర్శించారు.

### మాజీ ఎమ్మెల్యేకు చిత్తశుద్ధి లేదు

స్థానిక మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌కు లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు విషయంలో చిత్తశుద్ధి లేదని ఆయన విమర్శించారు. లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు కోసం ఒక్కసారైనా కొట్లాడలేకపోయారని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబ పాలన కొనసాగితే నియోజ కవర్గం అంజయ్యయాదవ్ కుటుంబ సభ్యులు పాలన కొనసాగిందని, దోచుకోవడం, దాచుకోవడమే సరిపోయిందని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు. లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు విషయంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఒక్క వినతిపత్రం కూడా ఇవ్వలేని అసమర్థ పాలన కొనసాగించారని ఆయన మండిపడ్డారు. మాజీ ఎమ్మెల్యే పాలనలో నియోజకవర్గం అంత అస్తవ్యస్తంగా పనులు జరిగాయని, మీషన్ భగీరథ పనులు ఇష్టానుసారంగా నిర్వహించడం ద్వారా నేటికి కొన్ని గ్రామాలకు, కొత్తూరు మున్సిపాలిటీ సరిగ్గా నీటిని అందివ్వలేకపోతున్నారన్నారు. ఈ విషయమై అసెంబ్లీలో సహితం చర్చించామని త్వరలోనే ఉన్నతాధికారులు నియోజకవర్గానికి వస్తున్నారని మిషన్ భగీరథ పనులను పరిశీలించి ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్యాంసుందర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు అందెమోహన్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## సేవాలాల్ సేన మండల కమిటీ అధ్యక్షులుగా రవినాయక్ ఎన్నిక

**కందుకూరు, మార్చి 1, ప్రభాతవార్త:** సేవాలాల్ సేన కందుకూరు మండల నూతన కమిటీ అధ్యక్షులుగా జర్పుల రవినాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సేవాలాల్ రాష్ట్ర కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షులు రఘురాంరాథోడ్, ఉపాద్యక్షులు భీంలాల్ పవార్ ల అధ్యక్షతన శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు మండల కమిటిలు గిరిజనులు ప్రయోజనాలు కాపాడాలని సేవాలాల్ అశయాలను నెరవేర్చాలని సమాజానికి స్ఫూర్తిదాయకంగా నిలవాలని సూచించారు. అనంతరం సేవాలాల్ మండల కమిటీతోపాటు అనుబంద సంఘాలను ప్రకటించారు. సేవాలాల్ సేన మండల అధ్యక్షులుగా జర్పుల రవినాయక్, ప్రధానకార్యదర్శిగా కుర్ర రమేష్‌నాయక్, గౌరవ అద్యక్షులుగా బానావత్ బాలునాయక్, కార్యనిర్వాహక అధ్యక్షులుగా రమావత్ రవినాయక్, ప్రచారకార్యదర్శిగా యం గోవర్ధన్‌నాయక్, కోశాధికారిగా యస్ క్రిష్ణానాయక్, ఉపాద్యాక్షులుగా శ్రీనివాస్‌నాయక్, లోకేష్‌నాయక్, మొతీలాల్‌నాయక్, రాజునాయక్, శంకర్‌నాయక్, కార్యదర్శులుగా వినోద్‌నాయక్, సామ్యనాయక్, రామచంద్రనాయక్, జగన్‌నాయక్, శ్రీనునాయక్, సేవాలాల్ రైతుసేనా మండల శాఖ అధ్యక్షులుగా హట్యానాయక్, ప్రధానకార్యదర్శిగా సీతానాయక్, తోపాటు యువసేన అధ్యక్షులుగా దేవేంద్రనాయక్, ప్రధానకార్యదర్శిగా శ్రీకాంత్‌నాయక్, ఉపాద్యక్షులుగా అమరేందర్‌నాయక్ లు తోపాటు పూర్తిస్తాయి కమిటీలను ప్రకటించారు.

## దొంగతనం కేసును 24 గంటల్లో ఛేదించిన పోలీసులు



వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

**దౌల్తాబాద్,మార్చి 01,ప్రభాతవార్త:** వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండలంలో పోలీసులు దొంగతనం కేసును 24 గంటల్లోనే చేదించారు. ఎస్ఐ శ్రీశైలంయాదవ్ తెలిపిన వివరాల ప్రకారం మండలానికి చెందిన నాంపల్లి నరేష్ గురువారంరోజు ఓ ఇంట్లో,బేకరీలో సెల్‌ఫోన్‌లు,నగదును దొంగతనం చేశారు.బాదితులు పోలీసులకు ఫిర్యాధు చేయగా ఎస్సై 24 గంటల్లో దొంగతనానికి పాల్పడ్డ నిందితులను పట్టుకొని కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. నిందుతుడిని కోర్టుకు ఆజరు పరుస్తామని ఎస్సై తెలిపారు.

# రౌడీ షీటర్స్ చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు

### పట్టణ సీఐ ఎ.నాగరాజు

**వికారాబాద్,మార్చి 01, ప్రభాతవార్త:** రౌడీ షీటర్స్ చట్టావ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పట్టణ సీఐ నాగరాజు హెచ్చరించారు. శుక్రవారం వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్స్ లకు కౌన్సిలింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, రౌడీ షీటర్స్ చెడు ప్రవర్తనను మార్చుకొని సత్ప్రవర్తన తో నడుచుకోవాలని సూచించారు. వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ని ప్రజలకు భయభ్రాంతులకు గురిచేసిన, కబ్జాలు, ఏదైనా చట్ట వ్యతిరేకమైన ప ంలకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఎవరైతే వారి ప్రవర్తనను మార్చుకోకుండా చట్ట వ్యతిరేకమైన పనులను చేస్తే వారిపైన పీడీ యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని వెల్లడించారు. రౌడీ షీటర్స్ నేరాల సంబంధిత కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా వారి భవిష్యత్తు ను నాశనం చేసుకోవద్దని సూచించారు. వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక, చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. రౌడీ షీటర్స్ ఎవరినైనా ఇబ్బంది పెట్టినట్టు పిర్యాదు అందితే చర్యలు తీవ్రంగా ఉంటాయని,



రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేస్తున్న పట్టణ సీఐ నాగరాజు

రౌడీ షీటర్స్ కదలికలపైన పోలీస్ అధికారుల నిఘా ఉంటుందనే విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. రాత్రి సమయం లో పెట్రోలింగ్, బ్ల్యూ కోల్ట్స్ పోలీస్ అధికారుల ద్వారా రౌడీ షీటర్స్ నివసించే ప్రాంతాలలో నిఘా పెట్టడం జరుగుతుందని తెలిపారు. సత్ప్రవర్తనతో మెలిగి జీవితాల్లో వెలుగులు నింపుకోవాలని రౌడీ షీటర్స్ కు సూచించారు.



క్రీడాకారులకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్సీ, జడ్పీచైర్‌పర్సన్

## పట్నం రాజేందర్‌రెడ్డి ఆశయ సాధన కోసం కృషి

### ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి

**షాబాద్, మార్చి 1, ప్రభాతవార్త :** దివంగత నేత పట్నం రాజేందర్‌రెడ్డి ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం దివంగతనేత పట్నం రాజేందర్‌రెడ్డి 36వ వర్ధంతిని పురస్క రించుకుని మండల కేంద్రంలోని పీఆర్ఆర్ కళాశాలలో, మండల పరిధిలోని ముద్దెంగూడ, గొల్లూర్‌గూడ గ్రామాల్లో ఆయన విగ్రహాలకు జడ్పీచైర్‌పర్సన్ అనితారెడ్డి, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి, షాబాద్ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి, ఎంపీపీ కోట్ల ప్రశాంతిమహేందర్‌రెడ్డిలతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పీఆర్ఆర్ మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.... దివంగతనేత పట్నం రాజేందర్‌రెడ్డి బడుగు, బలహీన వర్గాల వారి అభ్యున్నతికి ఎంతో కృషి చేశాడన్నారు. క్రీడల అభివృద్ధి కోసం గ్రామీణ పేద క్రీడాకారులకు సహాయం చేస్తామన్నారు. షాబాద్ మండలం పరిశ్రమల హబ్‌గా తయారైందని, యువతకు ఉపాధి కల్పిస్తామన్నారు. చందన్‌వెళ్లి, సీతారాంపూర్ పరిశ్రమల హబ్‌గా తయారైందని, యువతకు ఉపాధి లభిస్తుందన్నారు. దేశం మొత్తం షాబాద్ మండలం వైపు చూస్తుందన్నారు. రానున్న రోజుల్లో షాబాద్ మండలం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు.

### క్రీడల పోటీల్లో గెలుపొందిన జట్లకు బహుమతుల ప్రదానం

గతవారం రోజులుగా పట్నం రాజేందర్‌రెడ్డి స్మారకార్థం నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్, వాలీబాల్, కా ్యరం పోటీల్లో గెలుపొందిన జట్లకు బహుమతులు అందజేశారు. క్రికెట్ పోటీల్లో మొదటి బహుమతి చందన్‌వెళ్లి టీం రూ.75వేల నగదుతో పాటు మెమొంటో, రన్నర్ టీంకు రూ.50వేల నగదుతోపాటు మెమొంటోను అందజేశారు. వాలీబాల్ విన్నర్ అంతారం టీంకు రూ.25వేలు, కుమ్మరిగూడ రన్నర్ రూ.15వేల నగదుతో పాటు ట్రోఫీని అందజేశారు. ఈకార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ శేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింగ్‌రావు, మాజీ జడ్పీటీసీ కోట్ల మహేందర్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మెన్లు శ్రీని వాస్ గౌడ్, వెంకటయ్య, నాయకులు వెంకట్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మధుసూ దన్‌రెడ్డి, శ్రీరాంరెడ్డి, మహేందర్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదవాలి : మధుసూదన్‌రెడ్డి



విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ అందజేస్తున్న మధుసూదన్‌రెడ్డి

**షాబాద్, మార్చి 1, ప్రభాతవార్త :** విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం షాబాద్ మండలంలో తెలంగాణ మోడల్ స్కూల్, షాబాద్‌తో పాటు మండలంలోని ఉన్నత పాఠశాలలో 567మంది విద్యార్థులకు ఏఎంఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్స్, జామెంట్రీ బాక్స్, పెన్నులు, పెన్సిల్స్ అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విద్యార్థులు 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. విద్యార్థులకు స్టేషనరీ అందించిన ఏఎంఆర్ ట్రస్ట్ వారికి ఉపాధ్యాయులు ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఎంఆర్ ట్రస్ట్ చైర్మెన్ ఎలుగంటి అభిరామ్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కావలి చంద్రశేఖర్, మాజీ సర్పంచులు రవీందర్‌నాయక్, జనార్దన్‌రెడ్డి, నాయకులు రాహుల్‌గుప్తా, సుభాష్‌రెడ్డి, గౌరీశ్వర్, శేఖర్, తౌఫీక్, హరికృష్ణ తదితరులు ఉన్నారు.

## రైతులు పశువులకు గాలికుంటు టీకాలు వేయించాలి



పశువులకు టీకాలు వేస్తున్న పశువైద్యుడు

**షాబాద్, మార్చి 1, ప్రభాతవార్త :** రైతులు పశువులకు గాలికుంటు టీకాలు తప్పకుండా వేయించాలని రేగడిదోస్వాడ పశువైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం షాబాద్ మండలంలోని తిర్మలాపూర్, సోలిపేట్, మద్దూర్ తదితర గ్రామాల్లో పశువులకు గాలికుంటు టీకాలు వేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పశువులకు గర్భకోశ వ్యాధులు రాకుండా ఉండాలంటే గాలికుంటు టీకాలు తప్పకుండా వేయించాలన్నారు. ఈ అవకాశాన్ని పశువులు ఉన్న రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## బాధితుడికి ఆర్థిక సహాయం అందజేత

**కొడంగల్,మార్చి1 ప్రభాతవార్త** ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో జరిగిన నష్టానికి బాధితుడికి తక్షణ సహాయంగా మున్సిపల్ చేర్మేన్ జగదీశ్వర్‌రెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు. వివరాల్లోకి వెళితే..కొడంగల్ మున్సిపల్ పరిధిలోని శాంతిగనర్ కాలనీలో నివాసముంటున్న ఇనాయత్ ఖాన్ ఇంట్లో గత శుక్రవారం ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. అగ్ని ప్రమాదంలో ఇంట్లో విలువైన వస్తువులు నగదు అగ్నికి ఆహుతైయ్యాయి. విషయం తెలుసుకున్న మున్సిపల్ చేర్మేన్ జగదీశ్వర్‌రెడ్డి తక్షణ సహాయం కింద అందించిన రూ.10వేల నగదును శుక్రవారం కాంగ్రెస్ పట్టణ వర్కింగ్ ప్రసిడెంట్ దాము,తలారీ శేఖర్,హమీద్,సిరాజ్,కరీం బాధితుడు ఇనాయత్‌ఖాన్‌కు అందజేశారు.



ఆర్టీసి బస్టాండ్‌లో సమస్యలు తెలుసుకుంటున్న సిపిఎం నాయకులు

## సమస్యల వలయంలో యాచారం బస్టాండ్

### సిపిఎం మండల కార్యదర్శి ఆలంపల్లి నర్సింహా

**యాచారం మార్చి1,ప్రభాతవార్త :** యాచారం మండల కేంద్రంలో ఉన్న ఆర్టిసి బస్టాండ్‌లో ప్రయాణీకుల సమస్యలపై సిపిఎం పార్టీ యాచారం మండల కార్యదర్శి వర్గం సందర్శించి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అక్కడ తాగునీరు, మరుగు దోడ్ల సౌకర్యం, కరెంట్ సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులలో మహిళాలు, విద్యార్థులు పడుతున్నారని తెలుసుకున్నారు. అదేవిధంగా దుమ్ము ధూళి రేగుతున్న ఆవరణలో సిసి రోడ్డులు వేయాలని రాత్రిపూట సమయంలో సెక్యూరిటీ గార్డును ఏర్పాటు చేయాలని ప్రయాణీకులు నాయకులతో ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకలు మాట్లాడుతూ....ఆర్టిసి డిపో యాజమాన్యం వెంటనే యాచారం మండల కేంద్రంలో ఉన్న బస్టాండ్‌లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గం నాయకులు పెరుమాండ్ల అంజయ్య, పెండ్యాల బ్రహ్మయ్య, సభావట్ చందు నాయక్, ఆలంపల్లి జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

### ధరణి సమస్యల పరిష్కారంకోసం చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌ను మరికొన్ని రోజులు పొడిగించాలి : జెడ్పిటిసి

**కందుకూరు, మార్చి 1, ప్రభాతవార్త:** ప్రజలు ఎదుర్కొంటున్న ధరణి సమస్యల పరిష్కారంకోసం చేపట్టిన స్పెషల్ కార్యక్రమాన్ని మరికొంతకాలం కొనసాగించాలని కందుకూరు జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతు రైతులు ఎదుర్కోంటున్న భూసమస్యల శాస్వత పరిష్కారంకోసం అనాటి ప్రభుత్వం అన్‌లైన్‌లో భూమి రికార్డులను ఉంచాలని దానిద్వారా భూమి యజమానులకు శారికి సంబందించిన భూరికార్డులు చూసుకునే అవకాశాలు ఉంటాయని మద్యదలారీ, పైరవికారులు అవకాశం లేకుండా అన్‌లైన్‌లో ఎప్పటి కప్పుడు చూసుకునే విదంగా ధరణి కార్యక్రమాన్ని తీసుకు రావడం జరిగిందన్నారు. ధశాబ్దాల కాలంగా ఉన్న భూసమస్యలను ధరణిలో చేర్చే సమయంలో కొన్ని పొరపాట్లు జరిగి ఉన్నాయని వాటిని పరిష్కరించడానికి నేటి ప్రభుత్వం సమస్యల పరిష్కారంకోసం ఈనెల 1 వతేదీనుండి 9 వ తేదీ వరకు స్పెషల్‌డ్రైవ్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఇది రైతాంతానికి శుభసూచకమేనని అయితే ఈ కార్యక్రమాన్ని ఈ నెలాకరువరకు కొనసాగించాలన్నారు. మండల పరిదిలో దరణి సమస్యల పరిష్కారంకోసం అధికారుల అంచనా ప్రకారం 4000 పైచిలుకు దరకాస్తులు అందాయన్నారు. ప్రభుత్వం చేపట్టిన 1 నుండి 9 వతేదీ వరకు అంటే ఇందులో మూడు సెలవులు వస్తున్నాయని వర్కింగ్ రోజులు 6 ఉన్నాయని అందులో దరకాస్తుదారులను కలిసి సమస్యను తెలుసుకుని అవగాహన చేసుకుని వాటిని పరిష్కారం చేయడం సమయం సరిపోదని దానికోసం సమయం పెంచాలని దానిద్వారానే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని ప్రజలకు మేలు జరుగుతుందని జంగారెడ్డి సూచించారు.

## ఇష్టంతో చదువుకుంటే కష్టంగా ఉండదు

### అడిష్నల్ కలెక్టర్ భూపాల్‌రెడ్డి




విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న అడిష్నల్ కలెక్టర్ భూపాల్‌రెడ్డి

**కందుకూరు, మార్చి 1, ప్రభాతవార్త:** చదువుద్వారా ఉన్నతస్తానాలకు చేరుకు నే అవకాశాలు ఉంటాయని విద్యార్థులు ఇష్టంతో చదువుకుంటే కష్టం ఉండదని రంగారెడ్డి జిల్లా అడిష్నల్ కలక్టర్ యంవి భూపాల్‌రెడ్డి సూచించారు. మండల కేంద్రంలోని నోబుల్ ఉన్నత పాఠశాలలో పాఠశాల 30 వార్షికోత్సవం జరిగింది. గురువారం సాయంత్రం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అథిదిగా హజరైన భూపాల్‌రెడ్డి పాఠశా విద్యార్థుల చేత ప్రదర్శింపబడిన వివిద సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతు నేడు విద్యావకాశాలు ప్రజలకు చేరువలోకి వచ్చాయని అ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జీవితంలో చదువు అతిముఖ్య మైనదని చదువుతోపాటు అటలు మంచి అవకాశాలను అందిస్తాయన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేటు పాఠశాలలు విద్యావకాశాలను ప్రజలకు చేరువలోకి తెచ్చాయని ప్రైవేటు యాజమాన్యాలు వ్యాపార దృక్పదంతో కాకుండా సేవాదృక్పదంతో ప్రజలకు బారంకాకుండా చూడాలన్నారు. విద్యార్థులు బాగాచదువుకుని కన్నవారికి చదువులు అందించిన పాఠశాలలకు ఈ ప్రాంతానికి మంచిపేరు తేవాలని అకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి టి మనోహర్, పాఠశాల అడ్వైజర్ జగన్‌మోహన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ కొండల్‌రెడ్డి, పాఠశాల ఉపాద్యాయులు సిబ్బంది తోపాటు విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రయాణికుని జేబుకు కన్నం వేసిన దొంగల ఆరెస్టు

### రూ.18వేల నగదు స్వాధీనం : డిఎస్పీ

**తాండూరు, మార్చి 1, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా తాండూరు ఆర్టిసి బస్టాండ్‌లో ప్రయాణికుని వద్ద డబ్బులు దోచుకున్న ఇద్దరు దొంగలను పోలీసులు పట్టుకున్నారు. కర్ణాటక రాష్ట్రం గుల్బర్గా జిల్లా చించోళికి చెందిన నాగప్ప గత నెల ఫిబ్రవరి 16న తాండూరు నుండి హైదరాబాద్‌కు వెళ్తుండగా గుర్తు తెలియని వ్యక్తులు తన జేబులో ఉన్న రూ.49వేలు దొంగిలించారు. బాధితుడు తాండూరు పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు విచారణ చేపట్టారు. శుక్రవారం ఉదయం 7గంటల సమయంలో తాండూరు బస్టాండ్‌లో అనుమానస్పదంగా ఇద్దరు వ్యక్తులు తిరుగుతున్నట్లు సమాచారం రావడంతో వెంటనే పోలీసులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కృష్ణా జిల్లాకు చెందిన వానర్సే చంద్రయ్య, వానర్సే బద్రయ్యలను అదుపులోకి తీసుకోని పోలీస్టేషన్‌కు తరలించారు. నిందితులను విచారించగా గత 17రోజుల క్రితం బస్టాండ్‌లో ప్రయాణికుని జేబులో నుండి డబ్బులు దొంగతనం చేసినట్లు అంగీకరించారు. దీంతో వారి వద్ద నుండి రూ.18వేల నగదును స్వాదీనం చేసుకొని రిమాండ్‌కు తరలిస్తున్నట్లు డిఎస్పీ బాలకృష్ణారెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీఐ సంతోష్‌కుమార్, ఎస్ఐ కాశీనాథ్, సిబ్బంది ఉన్నారు.



వివరాలను వెల్లడించిన డిఎస్పీ బాలకృష్ణారెడ్డి



గిర్మాపూర్‌లో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న యంపిటిసి

## సబ్బండ వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

### యంపిటీసీ లొంక నీలా నర్సిములు

**పెద్దేముల్, మార్చి 1, ప్రభాతవార్త:** సబ్బండ వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని యంపీటిసి లొంక నీలా నర్సిములు అన్నారు. శుక్రవారం పెద్దేముల్ మండలం గిర్మాపూర్‌లో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ. 5 లక్షలతో సీసీ రోడ్డు పనులను ఏ బ్లాక్ అధ్యక్షుడు లొంక నర్సి ములుతో కలిసి ఆమే ప్రారంభించారు. ఈ సందర్భంగా లొంకనీలా, లొం క నర్సిములు మాట్లాడుతూ ప్రజాసంక్షేమం, అభివృద్దే సిఎం రేవంత్‌రెడ్డి సర్కార్ ధ్యేయమనిఅన్నారు. కాంగ్రెస్ హయంలోనే ఇందిరమ్మ ఇళ్ళు, పింఛన్లు, ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ తదితర పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని గుర్తుచేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారేంటీలను తప్పకుండా అమలు చేయడం జరుగుతుందని అన్నారు. ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సహకారంతో పల్లెలు ప్రగతి పథంలో దూసుకుపోతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రాంరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్‌సూరప్ప, రాములు, వినోద్, అంజిలప్ప, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాది నిరోధక టీకాలు తప్పనిసరి వేయించాలి

### మండల పశువైద్యాధికారి వెంకటరాజు



**పెద్దేముల్, మార్చి 1, ప్రభాతవార్త:** పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరి వేయించాలని మండల పశువైద్యాదికారి వెంకట్‌రాజుఅన్నారు. శుక్రవారం పశువైద్యశాఖ అధ్వర్యంలో పెద్దేముల్ మండల కేంద్రంలో ఆవులకు, గేదేలకు, ఎద్దులకు గాలి కుంటు వ్యాధి నిరోదక టీకాలువేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటరాజు మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి సోకిన పశువులలో ఉత్పాదక శక్తి, పునరుత్పత్తి శక్తిసామర్థ్యం కుంటుపడుతుందని, పాల దిగుబడి గణనీయంగా తగ్గిపోతోందని అన్నారు. వ్యాది సోకిన ఆవుల, గేదేల పాలు తాగిన దూడలుమరణించే అవకాశం ఉందని అన్నారు. అందుకు మండలంలోని రైతులందరు తమ పశువులకు టీకాలు తప్పనిసరి వేయించాలని అన్నారు. మార్చి నెలలో మండలంలోని అన్ని గ్రామాలలో పశువైద్యశాఖ అధ్వర్యంలో టీకాలు వేయడం జరుగుతుందని, 178 పశువలకు టీకాలు వేసినట్లుచెప్పారు. పశువైద్య సిబ్బంది చంద్రశేఖర్, శేఖర్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి హయంలో అభివృద్ధి పథంలో గ్రామాలు

### కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉప్పరి వీరేశం



నర్సాపూర్‌లో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న నాయకులు

**పెద్దేముల్, మార్చి 1, ప్రభాతవార్త:** తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి హయంలో గ్రామాలు అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నాయనికాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉప్పరి వీరేశం అన్నారు. శుక్రవారం పెద్దేముల్ మండలం నర్సాపూర్‌లో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.5 లక్షలతో సీసీ రోడ్డు పనులను గ్రామస్థులతో కలిసి ఆయన ప్రారంబించారు. ఈ సందర్భంగా ఉప్పరి వీరేశం మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమానికి కాంగ్రెస్‌సర్కార్ కట్టుబడి ఉందని అన్నారు. సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికి ముందుంటుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వపథకాలు అందడం ఖాయమని అన్నారు. సుస్థిర పాలన అందించడం కాంగ్రెస్‌కే సాధ్యమని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆనంద్, నాయకులు ఉప్పరి హన్మంతు, ఉప్పరి రవిందర్, ఎన్నారం మల్లేశం, మహిపాల్‌రెడ్డి, బోయిని వెంకటయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల సాక్షిగా ఎస్‌సి వర్గీకరణ సాధిద్దాం

### యంఎస్‌పి జిల్లా ప్రధానకార్యదర్శి స్వామిదాసు



అమరవీరుల దినోత్సవంలో పాల్గొన్న యంఆర్‌పిఎస్ నాయకులు

**పెద్దేముల్, మార్చి 1, ప్రభాతవార్త:** మాదిగ అమరవీరుల సాక్షిగా ఎస్‌సి వర్గీకరణ సాధిద్దామని యంఎస్‌పి జిల్లా ప్రధానకార్యదర్శి స్వామిదాసు పిలుపునిచ్చారు. యంఎస్‌పి జిల్లా ప్రధానకార్యదర్శి స్వామిదాసు అధ్వర్యంలో శుక్రవారం పెద్దేముల్ మండల కేంద్రంలో మాదిగ అమరవీరుల సంస్మరణదినొత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామిదాసు మాట్లాడుతూ ఎస్‌సీ వర్గీకరణ సమస్య వారి ఆశయాలకు అనుగుణంగా ముందుకుసాగుదామని అన్నారు. ఎస్‌సి వర్గీకరణ కోసం అమరులైన వారికి జోహర్లు అర్పించారు. ఎస్‌సీ వర్గీకరణ సాధించేవరకు అలుపెరుగని పోరాటంచేస్తామని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో యంఆర్‌పిఎస్ నాయకులు పెద్దేముల్ డబ్బుల నర్సిములు, మంబాపూర్ రత్నప్ప, పడగల్ల రాంచెందర్, బిజ్జారం పురుషప్ప పాల్గొన్నారు.